గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 236 | హైద్రాబాదు 9—9—1963 సోమవారం | 4 పేజీలు 7 నయాపైసలు

సనత్‌నగర్ స్టేషన్‌వద్ద, సిద్దంబర్ బజారుల్లో
33 వేల విలువగల బంగారం పట్టుబడి

హైద్రాబాద్, సెప్టెం 8

విదేశీ ముద్రలు కలిగి రహస్యంగా ఇక్కడికి చేరవేయబడిన పది బంగారు కడ్డీలను నిన్న సాయంత్రం సనత్‌నగర్ రైల్వేస్టేషన్ వద్ద కస్టమ్స్, కేంద్ర ఎక్సయిజు అధికారులు పట్టుకున్నారు. ఈపట్టుబడినబంగారం విలువ 13 వేలు ఉంటుంది. గతరాత్రే కస్టమ్స్ అధికారులు సిద్దంబర్ బజారులో జరిపిన దాడిలో 20 వేలు విలువచేసే 2 వేల గ్రాముల బంగారాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇరువుర్ని నిర్బంధించారు కూడా.

రష్యాలోని రిపబ్లిక్కులతో నేరుగా భారత్ వాణిజ్యం

భారతఉత్పత్తులపై రష్యాలో మోజు పెరుగుదల

ఇటీవలి ప్రదర్శనలోని నాల్గు లక్షలు విలువచేసే యంత్రాల కొనుగోలు; ఇబ్బడిగా వాణిజ్యావకాశాలు

మాస్కో, సెప్టెం 8

ఇటీవల మాస్కోలో నిర్వహించబడిన భారత జాతీయ ప్రదర్శనంలో ప్రదర్శించబడిన తేలిక తరహా యంత్రాలనన్నింటినీ—నాల్గు లక్షల విలువగలవి—రష్యాప్రభుత్వంకొన్నది.

ప్రభుత్వ నిర్వహణలోని హిందూస్థాన్ యంత్రపరికరాల సంస్థ తయారు చేసిన లేతులు, ప్రయివేటు సంస్థలు తయారుచేసిన మిల్లింగ్ డ్రిల్లింగ్ యంత్రాలు "షెర్పమాతో" వారు తయారు చేసిన ఆటోమాటిక్ మగ్గం మున్నగునవి రష్యా కొన్నవాటిలో ఉన్నాయి.

భారతదేశంలో తయారవుతున్న తేలిక యంత్రాల నాణ్యంపట్ల రష్యా సంతృప్తికి ఈ కొనుగోలు ఒకనిదర్శనమని అభిజ్ఞులు భావిస్తున్నారు. దీనితో మున్ముందు భారతదేశం నుండి తేలిక తరహా యంత్రాలను ఇతోధికంగా రష్యాకొనే అవకాశాలు ఏర్పడ్డాయి.

మునుపటి వాణిజ్య ఒప్పందాలలో పేర్కొనబడిన వాటికన్న అధికంగా 5 టన్నుల భారతకాఫీని, 80 టన్నుల భారత తేయాకును కొనడానికికూడా రష్యా - భారత దేశాలమధ్య ఒప్పందాలు కుదుర్చుకోబడ్డాయి. వచ్చేయేడు ఇండియా నుండి కోటిన్నర రూపాయల విలువగల పాదరక్షలు కొనేందుకు రష్యాతో ఒప్పందం వివరాలుసిద్ధంచేసుకోబడ్డాయి, సంతకాలు త్వరలోనే ఢిల్లీలో జరుగుతాయని తెలుస్తున్నది.

భారతీయపారిశ్రామిక ఉత్పత్తులకు సంబంధించిన ఒకశాశ్వతప్రదర్శనశాలను మాస్కోలో ఏర్పాటు చేయడానికి కూడా రష్యా అధికారులు అనుమతించారు. భారతీయ వస్తుసామగ్రుల సమూనాల్ని వాణిజ్యావకాశాల పరిశీలన నిమిత్తం రష్యాలోని ప్రజా రిపబ్లిక్కులకు పంపించే అవకాశానికి కూడా రష్యా అధికారులు ఆమోదించారని తెలుస్తున్నది. రష్యాలోని ప్రాంతీయార్థిక సంఘాలతో భారతాధికారులు నేరుగా సంప్రదించుకోవచ్చునన్నమాట.

ఉభయదేశాల మధ్య వాణిజ్యము పెంపుదల దృష్ట్యా మాస్కోలో భారత ప్రభుత్వం ప్రత్యేకంగా స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ కార్యాలయవిభాగాన్ని ఏర్పాటు చేయవలసి ఉంటుందని కూడ భావించబడుతున్నది. ఇప్పటి వరకూ ఈ వాణిజ్య వ్యవహారాలను కూడా భారత రాయబార కార్యాలయమే చూస్తున్నది. ఢిల్లీలో రష్యా రాయబార కార్యాలయానికి అనుబంధంగా ఒకపెద్ద వాణిజ్య కార్యాలయంకూడా ఉన్న విషయం రష్యా అధికారులు ప్రస్తావించారు.

వరంగల్లులో కాకతీయ యూనివర్సిటీ, మహిళా కళాశాల

అవసరమైనప్పటికీ సమయానికై వేచి ఉండాలని మంత్రి శ్రీరామచంద్రారెడ్డి

వరంగల్లు, సెప్టెం 8

వరంగల్లులో కాకతీయ విశ్వవిద్యాలయాన్ని, ఒక మహిళా కళాశాలను స్థాపించాటన్న ప్రజాభిప్రాయముతో తానేకీభవిస్తాననీ అయినా సరైన అనువయిన అవకాశంకోసం వేచిఉండాలనీ రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి గత శుక్రవారము నాడు వరంగల్లో కాలేజి విద్యార్థి యూనియన్ ప్రారంభోత్సవ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

చైనా దురాక్రమణ పరిస్థితులవల్ల రక్షణావసరాలు తీర్చేనిమిత్తం కొంత డబ్బును విద్యారంగం నుండి తగ్గించాల్సి వచ్చిన వాస్తవ పరిస్థితిని రెవెన్యూమంత్రి ప్రస్తావించారు. అందువల్ల విద్యారంగ విస్తరణ పథకాలు కొన్ని ఆలస్యం కాగలవు. స్వాతంత్ర్యానంతరం విద్యా సౌకర్యాల పెంపుదలకు వేగవంతంగా కృషి సాగింది. దేశం నలుమూలలా ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కాలేజీలు విస్తరించాయి అని ఆయన ప్రస్తావించారు.

వ్యక్తిగతమైన విలువలకు, అభిప్రాయాలకు విలువకట్టే వ్యవస్థ ప్రజాస్వామ్యమే కావున ప్రజాస్వామ్యం ప్రాతిపదికగా గల వ్యవస్థల్ని గట్టి పరచాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

విద్యార్థులు తమ యూనియన్ ఎన్నికలను పూర్తి ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిర్వహించుకోవాలనీ విద్యార్థి సంఘాలు భవిష్యత్తులో కాము నిర్వహించగల కార్యతలకు శిక్షణ కేంద్రాలుగా ఉండాలనీ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి విద్యార్థులకు సూచించారు. దేశ రక్షణకు తగు సేవ చేసే నిమిత్తం ఎక్కువ సంఖ్యలో ఎన్.సి.సి.లో చేరాల్సిందిగా కూడా మంత్రి విద్యార్థులను కోరారు.

ప్రిన్సిపాల్ శ్రీ పి. ఎల్. ఎన్. శర్మ స్వాగతోపన్యాసమిచ్చారు. విద్యార్థిసంఘాధ్యక్షుడు శ్రీ సంపత్ రెడ్డి స్వాగత పత్రం సమర్పించగా కార్యదర్శి శ్రీ కృష్ణారెడ్డిధన్యవాదాలందజేశారు.

అల్జీరియాలో రిఫరెండం

నూతన రాజ్యాంగంపై ప్రజాభిప్రాయ సేకరణ

అల్జీర్స్, సెప్టెం 8

అల్జీరియా ప్రతిపాదిత రాజ్యాంగాన్ని ఆమోదించేందుకు నేడు అల్జీరియా అంతటా రిఫరెండం జరిగింది.

"ప్రతిపాదితరాజ్యాంగాన్ని ఆమోదిస్తున్నారా లేదా" అన్న ప్రశ్న ఫ్రెంచి, అరబిక్ భాషల్లో వ్రాయబడిన బ్యాలెట్ పత్రాలివ్వబడ్డాయి. ఈ ఉదయంనుండి సాయంత్రం వరకూ ప్రజలు ఈ పోలింగ్‌లో పాల్గొన్నారు.

అత్యధికంగా ఇనుప ఖనిజం త్రవ్వకం

ఈసంవత్సరం మేనెలవరకూ 6184000 టన్నులదాకా ఉత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెం 8

ఈ సంవత్సరం జనవరి-మే నెలల మధ్య 6184000 టన్నుల ఇనుప ఖనిజం త్రవ్వితీయబడింది. క్రిందటేడు ఇదేకాలవ్యవధిలో జరిగినఉత్పత్తికన్న ఇది 8 శాతం ఎక్కువ. అన్నిరాష్ట్రాలకన్న 44 శాతం ఇనుపఖనిజాన్ని త్రవ్వి ఒరిస్సాఅగ్రస్థాయిలో నిలిచింది. ఒక్క మేనెలలో ఇనుపఖనిజం ఉత్పత్తి 1224000 టన్నులుంది. ఇది ఏప్రిల్ ఉత్పత్తికన్న 90 శేల టన్నులుఅధికం.

1963 మేనెలలో ఉత్పత్తి అయిన ఖనిజాల మొత్తం విలువ 192 మిలియన్ రూపాయలు. ఏప్రిల్‌లో ఈ మొత్తం 181.7 మిలియన్ రూపాయలు మాత్రమే. పెట్రోలియం, అణుశక్తిచట్టంక్రింద నిర్ణీతమైన ఖనిజాలూ ఈ లెక్కల్లోచేర్చబడలేదు.

మే నెలలో ఉత్పత్తి అయిన ఖనిజాల్లో 66 శాతం అంటే 126 మిలియన్ రూపాయల విలువగల బొగ్గు ఉంది. ఉప్పు ఉత్పత్తి విలువ 28.4 మిలియన్ రూపాయలు. అలాగే ఇనుప ఖనిజం రూ. 9.8 మిలియనలు, సున్నపురాయి 7.9 మిలియన్ రూపాయలు, మాంగనీసు 4.5 మిలియన్ రూపాయాలు, బంగారం రు. 3.9 మిలియన్‌లు, మైకా రు. 2.2మిలియన్‌లు రాగి 1.8 మిలియన్ రూపాయలు విలువచేసేవి మే నెలలో ఉత్పత్తి అయ్యాయి.

.....

లాగోస్‌కు శ్రీమతి విజయలక్ష్మి చేరిక

లాగోస్, సెప్టెం 8

అక్రా నుండి రెండు దినాల పర్యటనపై శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గతరాత్రి లాగోస్ చేరారు.

నైజీరియా ఫెడరల్ ప్రధాని ఒలేవాను, విదేశాంగ మంత్రి జాజావా చుక్కూను ఆమె కలిసి చర్చించి రేపు రాత్రి లండన్‌కు ప్రయాణమైవెళ్తుంది. అక్కడి నుండి ఆమె ఐక్యరాజ్యసమితికి భారత ప్రతినిధివర్గంనాయకురాలుగా వ్యవహరించే నిమిత్తం న్యూయార్కు వెళ్తారు, ఆమె గౌరవార్థం నేటి రాత్రి నైజీరియా విదేశాంగ మంత్రిత్వశాఖ విందు చేశారు.

గుజరాత్ కాంగ్రెసుపార్టీ వ్యవహారాలు:

సంజీవయ్య దర్యాప్తు కొనసాగింపు

అహ్మదాబాద్, సెప్టెం 8

గుజరాత్ కాంగ్రెస్ పార్టీకి - ప్రభుత్వానికి మధ్య ఏర్పడి ఉన్న విభేదాలను గురించి నేనుకూడా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య తమ దర్యాప్తు కొనసాగించారు.

ముఖ్యమంత్రి డా॥ జీవరాజ్ మెహతా నాయకత్వంపై కాంగ్రెసు శాసన సభ్యులు అత్యధిక సంఖ్యలో అవిశ్వాసాన్ని వ్యక్తపరిచిన ఫలితంగా క్లిష్టపరిస్థితి ఏర్పడింది.

శ్రీ సంజీవయ్య నిన్న సాయంత్రం ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు. గత రాత్రి ఆయన ముఖ్యమంత్రి జీవరాజ్ మెహతాతోనూ, ప్రదేశ్ కాంగ్రెసు సంఘం కార్యవర్గముతోనూ సంభాషించారు.

నేటి ఉదయము శ్రీ సంజీవయ్య గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘము అధ్యక్షుడు శ్రీ త్రిభువన్ దాస్ పటేల్ తో 80నిమిషాలసేపు ప్రత్యేకముగా సమావేశమై పరిస్థితిని చర్చించారు.

ముఖ్యమంత్రి మెహతా కూడా శ్రీ సంజీవయ్యను ప్రత్యేకంగా కలువనున్నారు.

మెహతా మంత్రివర్గానికి రాజీనామాలు ఇచ్చిన ఇద్దరు సీనియరు మంత్రులు శ్రీ రసిక్‌లాల్ పరిఖ్, రఘూభాయిఅదానీ కూడా కాంగ్రెసు అధ్యక్షుని కలుసుకొన్నారు. పది నిమిషాల సేపు ఈ ఇరువురు మంత్రులు కాంగ్రెసు అధ్యక్షులతో వేర్వేరుగా మాట్లాడారు. తదితర మంత్రులు కూడా కాంగ్రెసు అధ్యక్షుని వేర్వేరుగా కలుసుకొన్నారు. ఆతరువాత కాంగ్రెసు అధ్యక్షులు అసెంబ్లీ సభ్యులతో మాట్లాడారు.

ఈ విచారణ సందర్భంగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య పత్రికావారినీ విడివిడిగా కలుసుకొని చర్చిస్తున్నారు. ప్రతివారినీ యిలా కలుసుకోడం ఎదుకో అర్థంకావడంలేదటూ 78మంది భిన్నవర్గపు శాసన సభ్యులు కాంగ్రెసు అధ్యక్షుడికి ఒక లేఖవ్రాస్తూ తాము చేతులెత్తడం ద్వారాగాని లేదా బహిరంగ సమావేశంలో ఓట్లద్వారాగాని తమ నిర్ణయాన్ని తెలుపడానికి సంసిద్ధులమేననీ, పార్టీ నాయకుడు డా॥ జీవరాజ్ మెహతా ముందే తాము ఓటు చేయగలమనీ తెలిపారు. కాని కాంగ్రెసు అధ్యక్షుడు ఈ విధానాన్ని అంగీకరించక ప్రతివారినీ వ్యక్తిగతంగా కలుసుకోడానికే నిర్ణయించారు. డా॥ జీవరాజ్ మెహతా ప్రతివారితో పాటు వెళ్ళి కాంగ్రెసు అధ్యక్షునికి ఆవ్యక్తిని పరిచయంచేసే వారిరువురూ ఏకాంతంగా మాట్లాడుకోడానికి వీలుగా తిరిగి వచ్చేస్తూ వచ్చారు.

శ్రీ లాల్ బహద్దర్‌ను గురించిన పాత సి.ఐ.డి. నివేదికలు

న్యూఢిల్లీ, సెప్టెం 8

స్వాతంత్ర్యోద్యమం రోజుల్లో అప్పటి సి.ఐ.డి వారు, శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రిని విప్లవవాదుల సానుభూతి పరుడనీ గట్టి కమ్యూనిస్టు భావాలున్నవ్యక్తిఅనీ తమ రహస్య నివేదికల్లో పేర్కొనేవారట.

నేడిక్కడ జరిగిన తృతీయ ఫెరోజ్ స్మారకోపన్యాస సభలో శ్రీశాస్త్రి ఈవిషయంవెల్లడించారు. ఈ సి.ఐ.డి.రికార్డుల్ని శ్రీ లాల్ బహద్దర్ యు.పి.లో హోంమంత్రి అయిన తర్వాత చూసి తెలుసుకున్నారట. ఈ సి.ఐ.డి.రికార్డుల్ని మాకమునిస్టు మిత్రులను సంతోషింప జేయడానికి పేర్కొనవచ్చుగాని ఈ వరకే కాంగ్రెసు కమ్యూనిస్టులు కాననీ, విప్లవవాదినీ కాననీ స్పష్టపడిపోయిందని శ్రీలాల్ బహద్దర్ పేర్కొన్నారు.

గోరా సత్యాగ్రహం నాల్గోరోజు సాగింపు

హైద్రాబాద్, సెప్టెం 8

ముఖ్యమంత్రి అధికార నివాస భవనం గ్రీన్‌లాండ్స్ ముందు గోరా సత్యాగ్రహుల బృందం కావిస్తున్న సత్యాగ్రహం నేడునాల్గో దినము సాగింది. నేడు కొందరు రాజకీయేతర కార్యకర్తలు, విద్యార్థి కార్యకర్తలు వెళ్ళి గోరాను కలిశారు.

ప్రస్తుతం సికిందరాబాద్‌లో కూతురు వద్ద ఉంటున్న గోరా తల్లి-80 సంవత్సరాల ముదుసలి - కూడా నేడు గోరాను కలిసింది.

మంత్రులు ఆడంబరం విడనాడాలని కోరుతూ గోరాబృందం ఈ సత్యాగ్రహము సాగిస్తున విషయం ఎల్లరెరిగినదే. ఈసత్యాగ్రహం సమర్థవంతంగా అధికారుల దృష్టిని ఆకర్షించ నందుకు రాష్ట్రజనసంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ.లక్ష్మీనారాయణ నేడొక ప్రకటన చేస్తూ సత్యాగ్రహాలత్యాన్ని ప్రశంసించారు.

శంకర్ మంత్రివర్గంపై కమ్యూనిస్టుల అవిశ్వాస తీర్మానం

త్రివేండ్రం, సెప్టెం 8

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ మంత్రివర్గంపై కేరళ అసెంబ్లీలోని కమ్యూనిస్టు ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చినది.

కాశ్మీర్ ప్రధాని రాజీనామాకు ఆటంకం

జాతీయ కాన్ఫరెన్స్ కార్యవర్గం ఆమోదించినా సర్వప్రతినిధి సభలో తీవ్ర విమర్శ

శ్రీనగర్, సెప్టెం 8

కాశ్మీర్‌లో ప్రభుత్వమందున్న అధికార సభం నేషనల్ కాన్ఫరెన్సు సర్వజన సభవారు నేడు సమావేశమయి కూడా నిన్న కార్యవర్గం కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహ్మద్ రాజీనామాను విచారంతో ఆమోదిస్తూ కావించిన తీర్మానాన్ని ధ్రువపరచకుండానే సమావేశాన్ని వాయిదా వేశారు.

బక్షీ రాజీనామా నిర్ణయాన్ని, రాజీనామాను కార్యవర్గం ఆమోదించడాన్ని కూడా పలువురు సభ్యులు తీవ్రంగా విమర్శించారనితెలుస్తున్నది. నేషనల్ కాన్ఫరెన్సు కార్యవర్గం నిన్న కామరాజ్ పథకం ప్రకారం బక్షీ రాజీనామాను ఆమోదించింది. ఈ ఆమోదాన్ని గురించి నేషనల్ సర్వప్రతినిధిసభ నిన్న, నేడూ కూడా చర్చించి కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని ఆమోదించకుండానే వాయిదాపడింది. కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని పరిశీలించడానికి కాలవ్యవధి అవసరమంటూ తేలిపిన సవరణ ఆమోదింపబడింది. తిరిగి కాన్ఫరెన్సు సర్వప్రతినిధిసభ సెప్టెంబరు 19, 20 తేదీల్లో సమావేశమవుతుంది.

సర్వప్రతినిధి సభ వాయిదా అనంతరం కాశ్మీరు ప్రధాని బక్షీ విలేఖరులతో మాట్లాడుతూ తన రాజీనామాను సర్వప్రతినిధి సభ ఆమోదించేవరకూ చట్టరీత్యా రాజీనామా అమలుకు జరుపవలసిన కార్యక్రమము అంతా నిలిపి ఉంచాల్సిందేనన్నారు. కాగా సర్వప్రతినిధి సభ సమావేశానంతరమే జరుగవలసిఉన్న కాశ్మీరు శాసనసభా పార్టీ సమావేశం కూడా వాయిదా పడింది.

దక్షిణాఫ్రికాతో వ్యాపారం ఆపండి!

వర్ణ విద్వేషవిధానాన్ని నిరోధించే చర్య ఇదేనని జూలియస్ నైరేరే

ఆస్లో, సెప్టెం 8

దక్షిణాఫ్రికాతో వ్యాపారం బంద్ చేయడం ద్వారా దక్షిణాఫ్రికా జాతి విద్వేషవిధానానికి వ్యతిరేకంగా చర్య తీసుకోవలసిందని టాంగనీకా అధ్యక్షుడు జూలియస్ నైరేరే అన్ని దేశాలనూ కోరాడు.

ఈ విషయంలో మధ్యేమార్గంలేదు, తటస్థ పద్ధతి కూడా లేదు. ఆయుధాల సప్లయి నిలిపివేయడమైనా తటస్థపద్ధతి కాజాలదు; ఆయుధాల సప్లయి నిలిపివేత కూడా సహేతుకంగా ఉండదు. దాని తర్వాత మరికొన్నిచర్యలు తీసుకోవలసి అని జూలియస్ నైరేరే ఢాకా యూనివర్సిటీలో నార్వేజియన్ విద్యార్థి సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

టాంగనీకా అధ్యక్షుడు నైరేరే మూడుదినాల నార్వే పర్యటన నేటితో ముగుస్తున్నది.

దక్షిణాఫ్రికా జీవనాడి అంతర్జాతీయ వాణిజ్యమనీ దక్షిణాఫ్రికాతో వాణిజ్య సంబంధాలు ఉంచుకోడమంటే వర్ణ విద్వేష విధానాన్ని బలపరచడమేననీ కాగా వ్యాపార సంబంధాలు బంద్‌చేస్తే వర్ణవిద్వేషవిధానానికి వ్యతిరేకంగా చర్యతీసుకున్నట్లే అవుతుందనీ ప్రెసిడెంట్ నైరేరే అన్నారు.

ఆఫ్రికాదేశాలు ప్రపంచంలో అన్ని రాజ్యాలవారూ వర్ణవిద్వేషవిధానానికి వ్యతిరేకంగా నడుచుకోవాలని కోరడంలేదు. మానవతావాదంఆధారంగా సమాజవ్యవస్థ తమకు కలదనేరాజ్యాల వారైనా వర్ణవిద్వేషాన్ని బలపరిచే విధానాలనుండి వైదొలగాలి. ఈ విషయంలో తటస్థంగా ఉండడం అసాధ్యం అని కూడా టాంగనీకా అధ్యక్షుడు జూలియస్ నైరేరే తన ప్రసంగంలో అన్నారు.

బర్మాలో వ్యాపార సంస్థల జాతీయకరణ

రంగూన్, సెప్టెం 8

బర్మావిప్లవ ప్రభుత్వం బర్మా ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్‌ను నిన్నజాతీయము చేసింది. దీనితో దేశంలోని సమస్త వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే 89, వ్యాపార సంస్థలన్నీ జాతీయం చేయబడ్డాయి. బర్మా ఆర్థికాభివృద్ధి కార్పొరేషన్ ప్రైవేటు సంస్థలావడం మూలాన, బర్మా అభిలషిస్తున్న సామ్యవాద సమాజ వ్యవస్థాస్థాపనావిధానానికిఅనుగుణ్యంగాలేదని భావించడవల్ల ప్రభుత్వము ఈ నిర్ణయం గైకొన్నది.

ఈ జాతీయకరణ నిర్ణయాన్ని అమలుపరచడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించినది.

రాజమండ్రి, సెప్టెం 8

రాజమండ్రి సర్కిల్‌కు చెందిన కేంద్ర ఎక్సయిజు సూపరింటెండెంటు గోదావరి రైలు స్టేషన్ వద్ద ఒక వ్యక్తిని అటకాయించి ఆతని వద్ద 20 వేలు విలువచేసే 150 తులాల బంగారాన్ని స్వాధీన పరుచుకున్నారు. సెప్టెంబరు 6న ఈ సంఘటన జరిగింది.

ఢిల్లీలో శివానంద సత్సంగ భవన్

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ శంకుస్థాపనోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెం 8

ప్రపంచ సర్వనాశనం కాకుండా కాపాడేందుకు భారతీయ సంస్కృతి ప్రాతిపదిక విలువలను మానవజాతి పోషించుకొని అనుసరించాలని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ నేడు ప్రబోధించారు.

శివానంద సత్సంగభవనానికి రాష్ట్రపతి నేడు శంకుస్థాపన కావించారు. ఈనాడు మానవజాతి నిర్లక్ష్య ప్రవర్తనకారణంగానే నైతిక విలువలు, సత్ప్రవర్తనస్థాయి లోపించాయని కూడా రాష్ట్రపతి అన్నారు.

చిరకాలముగా పరిపుష్టంగా ఉన్న భారతీయ సంస్కృతి విశ్వమానవ ప్రేమను ప్రబోధించి విశాల దృక్పథాన్ని వ్యక్తపరచగలదని డా॥ రాధాకృష్ణ పేర్కొన్నారు. నేటి అధునాతన మానవుడు తన వైజ్ఞానికాభివృద్ధిని ఆధ్యాత్మిక ప్రశాంత ప్రవృత్తితో మేళవించి అసూయా ద్వేషాలు దుష్టబుద్ధులనుండి దూరముకావాలని రాష్ట్రపతిఅన్నారు.

స్వామి శివానందకు జోహార్లర్పిస్తూ రాష్ట్రపతి దేశంలోను, విదేశాల్లోను కూడా ఆయన అనేకులకు ఆధ్యాత్మిక ప్రబోధాన్ని అందజేశారన్నారు. ఋషీకేశ దివ్యజీవన సమాజము అధ్యక్షుడు స్వామి చిదానంద రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. "త్యాగ సేవా సాక్షాత్కారాలు" మూడూ ఉన్నత జాతీయాలక్ష్యాలనీ, వీటి సాధనకు విశ్వప్రార్థనా మందిరం రాజధానిలో అవసరమనీ స్వామి శివానందులు ఆశించారనీ ఇప్పుడు ఆయన ఆశయం ఫలించనున్నదనీ స్వామి చిదానంద అన్నారు.

స్వామి శివానంద సాంస్కృతిక సంఘ అధ్యక్షుడు జస్టిస్ మాదోల్కర్ మాట్లాడుతూ 5 లక్షల ఖర్చుతో నిర్మాణమయ్యే శివానంద సత్సంగభవన్‌లో గ్రంథాలయం, పఠనాలయం కూడా ఉంటాయనీ బొట్‌పేషెట్‌లకై ఆసుపత్రి, యోగవేదాంత తరగతులనిర్వహణకు గదులు కూడా ఏర్పాటవుతాయనీ చెప్పారు.

లాతిల్లా గ్రామవివాదం

ఇండియా, పాకిస్తాన్ సరిహద్దు చర్చలలో అనంగీకారం

కరీంగంజ్, సెప్టెం 8

నిన్నకరీంగంజ్‌కు ఎదురుగా ఉన్న జాతీగంజ్‌లో జరిగిన ఇండియా, పాకిస్తాన్ సరిహద్దు సంప్రదింపుల సమావేశంలో ఎట్టి అంగీకారమూ కుదరలేదని అధికారరీత్యా తెలియవచ్చింది. సరిహద్దు కమాండర్ల స్థాయిలో ఈ సంప్రదింపులు జరిగాయి.

సరిహద్దుగ్రామంలాతిల్లాతమదేనని పాకిస్తాన్ వాదిస్తున్నది. కాని సరిహద్దు నిర్ణీకరణ జరిగేవరకు అగ్రామం వర్తిస్తుంటవలె భారతభూభాగంలో ఉండవలసినదేనని భారతదేశం తెలుపుతున్నది.

ముగ్గురు భారతాధికారుల ఉపసంహరణకుపాక్ ప్రకటన

గూఢచారి కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఆరోపణ

కరాచీ, సెప్టెంబరు 8

భారీయేత్తున ఒక కార్యక్రమం ప్రకారం పాకిస్తాన్‌లో గూఢచారి కార్యకలాపాలు సాగిస్తున్నారన్న కారణం చూపుతూ కరాచీలోని భారతహైకమీషన్ కార్యాలయానికి చెందిన వింగ్‌కమాండర్ వి.బి.పావర్ వైమానిక వ్యవహారాలసలహాదారుని మరిముగ్గురు ఉద్యోగులను దేశం విడిచిపెట్టవలసిందిగా పాక్ ప్రభుత్వం నేడు భారత ప్రభుత్వాన్ని కోరింది.

ముగ్గురు పాక్ గూఢచారుల స్వదేశ ప్రయాణం

గూఢచారి చర్యలందు పాల్గొంటున్నట్లు భారతపోలీసులు కనుగొన్న తదుపరి నిన్న పాక్ హైకమీషన్‌కు చెందిన ముగ్గురు అధికారులు పాకిస్తాన్‌కు వెళ్ళిపోవలసి వచ్చినట్లు నేడు ఢిల్లీలో ప్రకటించబడింది.

....—

శ్రీమతి రాజెన్ నెహ్రూ

న్యూఢిల్లీ, సెప్టెం 8

ఐక్యరాజ్యసమితిసంఘాల ప్రపంచ సమాఖ్యకు హాజరవుతున్న నలుగురు సభ్యులతోకూడిన భారత ప్రతినిధి వర్గానికి నాయకురాలు శ్రీమతి రాజెన్ నెహ్రూ నిన్న సాయంత్రము ఇక్కడినుండి బయలుదేరివెళ్ళింది.

ఈ ప్రపంచ సమాఖ్యలో ఇండియాకు పూర్తిహక్కులసభ్యత్వం లభించగలదు. ఇండియా ఇంతవరకు ఈసమాఖ్యకు అసోసియేట్ మెంబరుగానే ఉంది.

భావి భారత పరిరక్షకులు-యువ జనులు

ఎన్. సి. సి. డైరెక్టర్ జనరల్ రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెం 8

"మీరే మన భావి పరిరక్షకులు మన ఆశయాలకు పట్టుకొమ్మలు మీరే. మీ చేతులలో మన దేశ క్షేమానికి లోటుండదు" అని జాతీయ సైనిక విద్యార్థిదళ (ఎన్, సి. సి.) డైరెక్టరు జనరల్ మేజరు జనరల్ వీరేంద్ర సింగ్ విద్యార్థులకువుద్దేశించబడినఒక రేడియో ప్రసంగంలో చెప్పారు.

ఎన్. సి.సి, ఉద్యమం ప్రధానముగా విద్యా కార్యక్రమంలో భాగం అనిమేజర్ జనరలుఅన్నారు.యువస్త్రీ, పురుషులలో సద్గుణాన్నీ, సాహసాన్నీ, సేవా నిరతిని, నాయకత్వ లక్షణాన్నీ పెంపొందించటమే ఈ ఉద్యమం ఆదర్శం, వారిలో దేశరక్షణలో ఉత్సాహాన్ని కలిగించేట్లుగా వారికి దీనిలో సైనిక శిక్షణ సమకూర్చబడుతుంది. అత్యవసర పరిస్థితిలో సాయుధబలాలు వేగంగా అభివృద్ధి చెందటానికి వీలుగా భవిష్యత్తులో ఆఫీసర్లుగా పని చేయగలిగిన వారి రిజర్వును యేర్పాటు చేయటం దీని ఆదర్శం.

విద్యా పథనకు అంతరాయం కలుగదు

విద్యార్థుల విద్యా పథన, ఆట పాటలు, పాఠ్య ప్రణాళికలో లేని యితర పాఠ్యకలాపాలకుపవిధంగానూ అడ్డు తగలకుండా పుండేట్లుగా ఈ ఎన్. సి.సి. శిక్షణ యేర్పాటు చేయబడింది. నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సులలో మొదటి మూడు సంవత్సరాలలోని విద్యార్థులకు ఈ ఎన్ సి.సి. శిక్షణ నిర్బంధం చేయబడింది. ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు, పోస్టు గ్రాడ్యుయేటు విద్యార్థులకు ఈ నిర్బంధం వర్తించదు. ఇచ్ఛిక పద్ధతిన వారుగూడా ఈ ఎన్.సి.సి. శిక్షణ పొందవచ్చును. బాలికలుగూడా తప్పక ఈ శిక్షణ పొందాలనే నిర్బంధం లేక పోయినప్పటికీ చాలామంది బాలికలు తమంతటతామే ఇచ్ఛికంగా ముందుకు వచ్చి దీనిలో ప్రవేశిస్తున్నారు.

జాతీయ సైనిక విద్యార్థి దళము విద్యార్థులకు సైనిక శిక్షణ యిస్తుందనీ, దీనికి విస్తృతార్థం వుందనీ డైరెక్టరు జనరల్ చెప్పారు. దేశపు జాతీయ జీవనంలో యువకులు నిర్వహించిన ప్రముఖ పాత్రలోవారు ఐక్యతతో ఒకరి కొకరు చేదోడు వాదోడుగా వుండి ముందడుగు వేస్తూ వుండగలరనే భావమే యిందులో యిమిడి వుంది.

శిక్షణ పథకాలు

శిక్షణ పథకాలను గురించిన వివరాలను యిస్తూ మేజరు జనరల్, కేడెట్లకు (సైనిక విద్యార్థులకు) రైఫిల్ నిర్వహణలోను ప్రాథమిక శిక్షణ యివ్వబడుతుంది, కవాతు. ఆయుధ శిక్షణ మొదలైన వాటికి ఈ పాఠ్యాంశిక శిక్షణఅనువర్తిస్తుంది. సీనియర్ డివిజన్ యూనిట్లలో వారికి అభివృద్ధి పరచబడిన ఆయుధాలను నిర్వహించటానికి అవకాశం లభిస్తుంది. సాంకేతిక సంస్థల కాలూకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ యివ్వటానికి ఈ ఎన్.సి.సి.కి అర్మర్డ్ స్క్వాడ్రాన్లు, ఆర్టిలరీ బ్యాటరీలు, ఇంజినీరింగు, సిగ్నల్సు, మెడికల్. ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగు దళాలుగూడా వున్నాయి.

ఎన్.సి.సి. లో నౌకాదళ విభాగం విమాన దళ విభాగంగూడా ఉన్నాయి ఈ విభాగాలలో అనుభవ పూర్వక శిక్షణకుతోడు నౌకాదళానికి సంబంధించిన పాఠ్యప్రణాళిక విషయాలు ప్రత్యేక విషయాలు నేర్పబడుతాయి. నైమానిక యింజనులు, విమాన నిర్మాణం గురించి బోధించబడుతుంది.

సాయుధ బలాలలో సేవ చేయటమే వృత్తిగా పెట్టుకోదలచినకేడెట్లు ఎన్ సి.సి. కాలూకు ఆఫీసర్ల శిక్షణ యూనిట్లలో ప్రవేశింప వచ్చును. ఈ ఆఫీసర్ల శిక్షణ యూనిట్లలో ప్రవేశింపకోరే అభ్యర్థులు సేనల ఎన్నిక బోర్డుముందు ఇంటర్వ్యూకు హాజరుకావాలి విశేషయంతులైనవారికి వారు కళాశాలలో వున్నపుడే మూడు సంవత్సరాలపాటు ఈ ఆఫీసర్ల శిక్షణ యూనిటులో నీవ్రంగా శిక్షణ యివ్వబడుతుంది, వారు మూడు వార్షిక శిబిరాలకు గూడా హాజరు కావలసి వున్నది. వీరిచేత ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థులు ఈ శిబిరాలకు ఎక్కువ మంది హాజరు కావాలని డైరెక్టరు జనరల్ ఉద్బోధించారు.

ఈ ఎన్. సి. సి. చరిత్రను డైరెక్టరు జనరల్ స్థూలముగా వివరించారు. 1948లో యేర్పాటు చేయబడినప్పటినుంచి యీ ఎన్.సి.సి. క్రమముగా అభివృద్ధి చెందుతున్నదని ఆయన చెప్పారు. 1962-63లో నిర్బంధ ఎన్.సి.సి. శిక్షణ ప్రవేశపెట్టబడింది,ఈఎన్.సి.సి.లో కేడెట్ల సంఖ్య 25 లక్షలకు పెరిగింది. ఎన్.సి.సి. రైఫిల్స్‌లో ఐదు లక్షలమంది కేడెట్లను ప్రవేశ పెట్టుకోటంతో ఈ యేడు పెద్ద అభివృద్ధి జరగగలదు. శిక్షణ పొందిన ఎన్.సి.సి. ఆఫీసర్లు కొద్ది కాలంలో ఎక్కువ మంది, అవసరమయ్యారు. కాంప్టీ, పురందరులోని శిక్షణ స్థావరాలలోకొంతమందికి శిక్షణ యివ్వటానికి తోడు దేశం నలుమూలలలా యేర్పాటు చేయబడిన 8 వారాల శిబిరాలలో 2500 మంది ఆఫీసర్లకు శిక్షణ యివ్వటం ద్వారా దీన్ని సాధించటం జరిగింది. తగిన మాజీ సైనికులను నియమించుటద్వారా జె. సి. ఒ. ఎన్.సి.ఒ. బోధకుల కొరతను తీర్చుట అయింది.

పూర్తికాలం పనిచేసే పద్ధతిన, కొద్ది కాలం పనిచేసే పద్ధతిన కేడెట్ బోధకులను నియమించేందుకు కొత్త పథకం ఒకటి ప్రవేశపెట్టబడింది. పూర్తికాలం పనచేసే పద్ధతిన నియమింపబడే కేడెట్ అండర్ ఆఫీసర్లు, సార్జెంట్ మేజర్ ఇన్‌స్ట్రక్టర్లు వరుసగానెలకు రు.275, రు. 175 పొందుతారు. ఇంతేగాక నెలవు, ఉచితంగా ఉడుపును, వైద్య చికిత్స మొదలయిన సౌకర్యాలు గూడా వారికి వుంటాయి. కొద్దికాలం పాటు పనిచేసే పద్ధతిననియమింపబడిన వారు నెలకు రు. 80 ఉచిత వేతనము మీద స్వంతశిక్షణ పొందడంతోపాటు నెలకు రు. 50 ఉచిత వేతనము మీద వారానికి 4 గంటలు చొప్పున తనిఖీ పనిగూడా నిర్వహించవల్సివుంటుంది.

ఉపాధ్యాయ దినోత్సవాలు

మంథెన

ఈ సందర్భాన ఉదయం నినాదాలతో తీసిన ఊరేగింపులో ఇక్కడి అన్ని పాఠశాలల విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు. వీరు గ్రామపు ముఖ్య వీధులగుండా ఊరేగుతూ ప్రజలనుండి "ఉపాధ్యాయ సంక్షేమ నిధి"కి విరాళాలను సేకరించారు.

సాయంత్రం స్థానికోన్నత పాఠశాలలో శ్రీ వేంకటరాజన్న అవధాని అధ్యక్షతన జరిగిన సమావేశములో శ్రీయుతులు డి. సత్యనారాయణ మూర్తి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, అబ్బాస్‌రజా జైదీ, మున్సిపు మెజిస్ట్రేటు గిట్ల జనార్దన్ రెడ్డి రా.ఉ.సం. సమితి శాఖాధ్యక్షులు ప్రసంగించారు. వీరు జాతినిర్మాణంలో ఉపాధ్యాయుడు వహిస్తున్న ప్రముఖ పాత్రను వివరిస్తూ వారి సంక్షేమానికుఖ తీసికొనవలసిన చర్యలనుగూర్చి తెలిపారు.

అధ్యక్షులు ప్రాచీన భారతదేశములో ఉపనిషత్తులలో నుదాహరించిన ఆచార్యునికిగల విశిష్ట స్థానాన్ని తెలుపుతూ ఉపాధ్యాయుడు తన గతుతర బాధ్యతలను సక్రమముగా నిర్వహించడానికయి తగు అవకాశాలను కల్పించే సమాజపు బాధ్యతను వివరించారు.

శ్రీ లోకేశ్వరనాథరావు, ఇ. ఒ. కృతజ్ఞతలతో కార్యక్రమము ముగిసింది.

జడ్చర్ల

ఉన్నతపాఠశాల బస్ స్టాండ్ వద్ద ప్రిన్సిపాల్ అధ్యక్షతలో ఉపాధ్యాయుల సమావేశం జరిగినది.సాయంత్రం ప్రయిమరీ స్కూల్ ధర్మశాలా కాంపౌండులో ఆర్. నారాయణ టీచర్ ఆధ్వర్యమున బాలురచే కూరగాయల కృషి జరిగినది. బాలురకృషికి ఆనందించి సమితి ప్రెసిడెంట్ లక్ష్మీనరసింహారెడ్డి ఆధ్వర్యములో దళపతి ఇ' మల్లయ్య బాలురను ఉత్సాహపరిచి కూరగాయలు పంచబడినవి. ఉన్నత పాఠశాలలనుండి వ్యాపార అసోసియేషన్ ప్రెసిడెంట్ జి వీరయ్య, కె. బాలకిష్టయ్య, విద్యా కమిటీ మెంబరు యం. గండప్ప ఆధ్వర్యము లో బ్యాండ్‌తో ఊరేగింపుజరిపి శాసనసభ సభ్యుడు కె. కేశవులు అధ్యక్షతలో బహిరంగసభ జరుపబడెను. హెడ్ మాస్టర్ మరియు ఇతర ప్రముఖులు డా॥ సదాశివరావు బుగ్గరాజు, ఆంజనేయులు, దళపతి మల్లయ్య మరియు ఉపాధ్యాయులు ఎల్లరు రాధాకృష్ణన్ గుణగణాలను కొనియాడారు.

చైనా 'శాంతి ప్రియత్వం'

నైజీరియా దిన పత్రిక విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెం 8

శాంతికాముక ప్రపంచంకోసము తాను పాటుపడుతున్నానని చైనా చెప్పే మాటలలో నిజంలేదని, నైజీరియా దినపత్రిక "లాగోస్ టైమ్సు" వ్రాసింది-

ఈ పత్రిక తాలూకు ప్రత్యేక వ్యాసాల సంపాదకుడు శ్రీ ఆయో అడిఫోలాబు ఇటీవల ఒక వ్యాసం వ్రాస్తూ దానిలో, పెకింగ్ ప్రభుత్వము అణు ఆయుధ పాటవ పరీక్షల నిషేధం పట్టి మోసమనీ, ప్రపంచంలో శాంతికాముక ప్రజల కోరికలకు అవమతిలేకమైందని చేసిన ప్రకటనను ఉటంకించి, మిగత ప్రపంచమంతా దేవతకు దెయ్యానికీ, యథార్థవాదికీ,ప్రచారదారికీ పనిచేసే వానికి మాటలు చెప్పేవానికీ, నిష్కపటానికి కపటానికీ వ్యత్యాసం తెలియనంతగా ఒట్టి పిచ్చివనీ మావోసేటు గు,చౌఎన్ లైతప్పక భావిస్తుండవచ్చును" అని అన్నారు.

"చైనా ప్రజా రిపబ్లిక్ కన్న మరే దేశం ప్రపంచశాంతికి హానికలిగించటం లేదు. మావో, చౌకన్న మరెవ్వరూ మానవులను మోసగించటములేదు. దీన్ని గూర్చిన సాక్ష్యాధారాలు రోజురోజుకుఅధికంగా లభిస్తున్నాయి. మాస్కో పాలక ఒప్పందాన్ని ముస్సుందు పెద్దపెద్ద విషయాలను సాధించటానికి చర్యగా చైనా సమ్మతించకపోవటం యిటీవల జరిగిన సంఘటన. భారతదేశంపై ప్రేరణలేకుండా దండయాత్ర

"టిబెట్‌లో అత్యాచారం, తరువాత గత అక్టోబరునెలలో భారత భూభాగంపై ప్రేరణలేకుండా దండయాత్ర జరిపినతర్వాత, చైనా సహజీవనసిద్ధాంతాన్ని సమ్మతించకయుద్ధం తప్పనిసరి సిద్ధాంతంలో నమ్మకాన్ని ప్రదర్శించిన తర్వాత, భారత సరిహద్దులలో చైనా క్రొత్తగా సైన్యాలను కేంద్రీకరిస్తున్నదన్న వార్తలు క్రిందటి వారం అందిన తర్వాత, పెద్ద రాజ్యాలలో చైనా అతిదుర్మార్గమయిందని ఎవరికి తెలియదు?

భారతదేశంపై మరోసారి పెద్ద పెట్టున దండయాత్ర జరపటానికి ఆ దేశం తయారవుతున్నదని వస్తున్న వార్తలను తిరస్కరించటంగానీ, లేదా రూఢిపరచటంగానీ చైనా చేయదల్చుకోలేదు.

"భారతదేశపట్ల చైనా చేస్తున్న ఈ వెకిరింపుతోపాటు పాకిస్తాన్ కూడ యిటీవల ఆ దేశాన్ని బెదిరించింది. భారతదేశానికి ఆయుధాలను సమకూర్చుటవల్ల తన భద్రతకు ప్రమాదం వాటిల్లితే చైనా తనకు సహాయం చేస్తుందని పాకిస్తాన్ యిటీవల సూచించింది. పెకింగ్ దీన్ని కాదనలేదు".

"ప్రపంచ శాంతిని నిజంగా కోరుతున్నట్టి వారి దృక్పథం లేదా విధానమాయిరి? లేక ప్రపంచంలో శాంతికాముక ప్రజల కొరకు పాటుబడుదానినిగా పరిగణింపబడాలని కోరే దేశంయొక్క దృక్పథం, లేదా విధానమాయిరి? దేనుడే నిర్ణయించాలి" అన్న వాక్యాలతో ఆ వ్యాసం పూర్తయింది.

విద్యాబోధకుల రిక్రూట్‌మెంటు

హైదరాబాదు, సెప్టెం 8

హైద్రాబాదు లీగపేట విమాన దళ రిక్రూటింగు కార్యాలయం నెం.1 రవాణా శిక్షణ విభాగములో 1963 సెప్టెంబరు 16వ తేదీ ఉదయం 8 గంటలకు భారతవిమానదళములో విద్యాబోధకులను చేర్చుకుంటారు.

విద్యార్హతలు: పట్టభద్రులై వుండి ఏదేని గుర్తింపబడిన విద్యాసంస్థలో కనీసం 9 నెలల బోధనానుభవం కలిగి వుండాలి.

వయస్సు: 21-25సం. మధ్యవయస్కులై వుండాలి. బి.టి పట్టభద్రుల విషయంలోనూ, మాస్టరుడిగ్రీ ఆనర్సు కలిగివున్న వారి విషయంలోనూ యీ వయఃపరిమితి 28 సంవత్సరములకు సడలించబడినది. 1963 నవంబరు 1వ తేదీనాటికి నిర్ణయించబడిన వయస్సుకు మించి వున్న వారు యీ పరీక్షలో పాల్గొనడానికి అర్హులుకారు.

పైన తెలియజేసినచోట సెప్టెంబరు 16వ తేదీ ఉదయం 8 గంటలకు అభ్యర్థులకు లోకజ్ఞానం, లెక్కలలో ప్రాథమికపరీక్ష జరుగుతుంది. అందుచేత అభ్యర్థులకు యీ విషయము తెలియజేయడమైనది.

విద్యార్హతలను, బోధనానుభవాన్ని, వయస్సును తెలియజేసే సర్టిఫికెట్లు అసలు ప్రతులను, పెన్ను, కలర్ పెన్సిల్సు మొదలయిన ప్రాథమిక సామగ్రిని అభ్యర్థులు తమతోపాటు తీసుకొని రావలసి వుంటుంది. నిర్ణయించబడిన అభ్యర్థులు గ్రూపు 1 లో 2వ తరగతి ఎయిర్ క్రాఫ్ట్సుమెన్‌గా నమోదవుతారు. శిక్షణానంతరము వీరిని సార్జంట్ హోదాకు ప్రమోట్ చేస్తారు.

భారతీయ కళలపై రష్యాపండితుని ఉద్గ్రంథం



ఇటీవల భారత దేశానికి విచ్చేసిన లార్డు అట్లీతో రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్.

మాస్కోలోని కళల చరిత్ర ఇన్‌స్టిట్యూట్‌లో ప్రొఫెసర్ సెమ్యోన్ త్యులాయెవ్ "భారతీయకళ" అనే విషయంపై ఒకథీసిస్‌ను (వ్యాసాన్ని) అందజేసి డా॥ బిరుదును పొందారు.

భారత కళలలో అపార పాండిత్యాన్ని గడించిన యీప్రసిద్ధ సోవియట్ విద్యాధ్యయనవేత్త పై వ్యాసాన్నే ఆధారముగా తీసుకొని అదే శీర్షికతో ఒక గ్రంథాన్ని రచించారు.

మాస్కో విశ్వవిద్యాలయంలోనూ తదితర విద్యాసంస్థలలోనూ అనేకసంవత్సరాలు భారత కళలను గురించి బోధించారు. ఈ యన సోవియట్-భారత సాంస్కృతికసంబంధాల సంఘంలో ప్రముఖనభ్యుడు.

భారతకళలపై వ్యాసాలువ్రాసిన పత్రికల్లో అవిరామంగా ప్రచురిస్తూ, ఉపన్యాసాలిస్తూ, సోవియట్-భారత స్నేహసంబంధాల కార్యకలాపాలలో పాల్గొంటూ, సోవియట్ ప్రజలకు స్నేహపాత్రులైన భారత ప్రజల సంస్కృతిని సోవియట్ ప్రజలకు పరిచయముచేయడంలో అశేషమైన కృషి చేశారు.

ఈ కళారంగంలో విజయవంతమైన కృషిచేయడం వల్లనూ, కళలలో సోవియట్ విద్యాధ్యయనాభివృద్ధికి పాటుపడడం వల్లనూ వీరికి "రష్యన్ ఫెడరేషన్ కళావేత్త" అనే బిరుదు లభించింది.

90 గ్రంథాల ప్రచురణ

ప్రస్తుతం ప్రొఫెసర్ త్యులాయెవ్ మాస్కోలోని కళల చరిత్ర యిన్‌స్టిట్యూట్‌లో పాధ్యాపకులకు అధికారిగా పనిచేస్తున్నారు. వీరు ప్రధానముగా భారతకళలకు సంబంధించిన తొంభయి గ్రంథాలను ప్రచురించారు.

ఈ ప్రఖ్యాత విద్యాధ్యయనవేత్త యిటీవల రచించిన "భారతీయకళ" అనే గ్రంథాన్ని వీరు తమ జీవిత కాలమంతా చేసినకృషికి సమీక్షగా పరిగణించవచ్చు.

భారతీయ సంఘనిర్మాణంలోనూ, దేశజీవన విధానాల్లోనూ, సిద్ధాంతాలలోనూ, వస్తూన్న మార్పులు కళలను వివిధంగా ప్రభావితంచేసినదీ దృష్టిలో వుంచుకొనేవీరు తమగ్రంథంలో భారతీయ కళాభివృద్ధి చరిత్రను వివరించారు.

గత చరిత్ర

భారతకళలగతచరిత్రనంతాపరికించి చూసినట్లయితే అది ఒకనిర్దిష్టమూ, పసస్పష్టమైన భావంలేని ఆదర్శరహితమైన రూపాలను ఎన్నడూ సృష్టించలేదనీ అందుకు భిన్నముగా అది భావవ్యక్తీకరణలో అర్థవంతమైన సజ్జాపూరితమైన రూపాన్ని సృష్టించిందనీ ప్రొఫెసర్ త్యులాయెవ్ వ్రాశారు.

"ఈనాడు ఆర్టిస్టుల్కు చిత్రకారులు (భావాలను గూఢంగా వ్యక్తపరిచే చిత్రకారులు) యీ పంథాను వీడిపోవడం లోచనీయం" అని వీరు వ్రాస్తారు. ఈ చిత్రకారులు తమ దేశీయ సంస్కృతి సాధించిన అద్భుతమైనవూ, కాలాని విజయాలనీ ఏమరచి, క్షీణదశలో వున్న పాశ్చాత్య కళకే ప్రాధాన్యమిస్తూ, సుస్పష్టమూ అర్థవంతమూ అయినభావనను త్రోసిరాజంటున్నారు

సమగ్రమైనఉదాత్తభావాలతోనూ, పుష్కలమైన వస్తుసంపదతోనూ అపూర్వమైన సుందర రూపంతోనూ నిండిన భారతకళలు ప్రాచీన కాలంలోనేమీ, మధ్యయుగంలోనేమీ ఎంతో మెప్పును పొందాయి.

ఈనాడు కూడా భారత దేశంలో అనేకమంది వాస్తవిక చిత్రకారులు యీ మహోన్నత సూత్రాలకేర్పడబడి వున్నారు. వీరు తమ భావాలను మానవతతో సుబోధకశైలిలోవ్యక్తం చేస్తున్నారు.

రాంపూర్, సెప్టెం 8

మోర్దాబాద్ జిల్లాలో పెక్కు గ్రామాలు కోసినది వరదల్లో మునిగిపోయినవి. గత వారం రోజులుగా భారీవర్షాలు పడటంవల్ల కోసినది ఉప్పొంగుతున్నది.

భారతసహకారోద్యమంపురోగతి

అసమానతల పరిశీలన

భారతదేశంలో సహకారోద్యమానికి ద్వితీయ, తృతీయ ప్రణాళికలలో గణనీయమైన చేయూత లభించింది. సహకారోద్యమం వివిధ రంగాలలో త్వరితగతిని ప్రగతి సాధించబడింది.

కాని సహకారోద్యమ రంగాలన్నిటిలోనూ యీ ప్రగతి సమంగా లేకపోవడం గమనార్హం. ఈఅసమానత రెండువిధాలు. ఒకటి వివిధ రాష్ట్రాలలో సహకారోద్యమ ప్రగతిలో అసమానత రెండవది సహకారోద్యమ రంగాలలో అంటే పరపతి, మార్కెటింగు, ప్రాసెసింగు మొదలైన రంగాల ప్రగతిలో అసమానత.

సహకారోద్యమ రంగాలలో వ్యవసాయ పరపతి రంగంపట్లనే తక్కిన యితర రంగాలకన్న హెచ్చుశ్రద్ధ వహించబడింది. నిజానికి వ్యవసాయ పరపతి సంఘాలతోనే దేశంలో సహకారోద్యమానికి నాంది జరిగింది. సవరించబడిన చట్టం క్రింద 1912 తరువాతనే యితర సహకార సంఘాల స్థాపన అనుమతించబడింది.

ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో, సహకార సంఘాలద్వారా వ్యవసాయ రంగం ఉపకరణాల, నిత్యవాడకం వస్తువుల పంపిణీపట్ల శ్రద్ధవహించబడింది. కాని యుద్ధానంతరం, ఆ యేర్పాటుక్రమస్థితిచెప్పబడింది.

చాలా రాష్ట్రాలలో వ్యవసాయోత్పత్తులకు మార్కెటింగు సౌకర్యాల కల్పన అంటేనే తెలియదు. అయితే, కొన్ని మినహాయింపులు లేకపోలేదు. గుజరాత్‌లో పత్తి మార్కెటింగుసౌకర్యాలు ఉత్తరప్రదేశ్, బీహారులలో చెరుకు మార్కెటింగు సౌకర్యాలు, మరికొన్ని ప్రాంతాలలో బంగాళదుంపల మార్కెటింగు సౌకర్యాలూ వుండేవి. తగు శ్రద్ధవహిస్తే, మార్కెటింగు రంగాన్ని కూడా త్వరితగతిని అభివృద్ధి చేయవచ్చునని యిటీవలి సంవత్సరాల ఉత్తరప్రదేశ్ అనుభవం నిరూపిస్తోంది.

ద్వితీయ ప్రణాళిక ఉత్తరార్థంలో ప్రాథమిక వ్యవసాయ మార్కెటింగు సంఘాలను వ్యవస్థీకరించి, వాటిని ప్రాథమిక వ్యవసాయ పరపతి ఉద్యమంతో అనుబంధి చేయడం గణనీయమైన కృషిసాగింది. అనతికాలంలోనే ఆ కృషి ఫలించింది. ఉత్తరప్రదేశ్‌లో వివిధ జిల్లాలలో వ్యవసాయోత్పత్తుల మార్కెటింగు సంఘాలు వెలిశాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అనుభవాన్ని యితర రాష్ట్రాలు యింకా వినియోగించుకోవలసి వుంది.

అలాగే పత్తిమార్కెటింగు, ప్రాసెసింగు రంగాలలో కూడా, గుజరాత్ రాష్ట్రం యీ రంగాల్లో ప్రశంసనీయమైన అభివృద్ధి సాధించింది. పత్తి పండించే యితర రాష్ట్రాలు యీఅనుభవపాఠాలను పూర్తిగా యింకా నేర్చుకున్నట్టులేదు.

చక్కెర సహకార సంఘాలు

అయితే గత కొద్ది సంవత్సరాలలోనూ చక్కెర సహకార సంఘాలు శీఘ్రగతిని అభివృద్ధిచెందాయి. 1955-56 నాటికి దేశంలో ఉత్పత్తి అయ్యే చక్కెరలో దాదాపు 1.4 శాతం మాత్రమే సహకార రంగంలోఉత్పత్తి అయ్యేది. ద్వితీయ ప్రణాళికాకాలంలో సహకార చక్కెర ఫ్యాక్టరీలు చాలా ఏర్పడ్డాయి

1962-63 లో సహకార చక్కెర ఫ్యాక్టరీలు దేశంలో మొత్తంచక్కెర ఉత్పత్తిలో దాదాపు 22 శాతాన్ని ఉత్పత్తి చేశాయి. ఈ రంగంలో ఇంత అభివృద్ధి సాధించబడినా ధాన్యం, పళ్ళు, కూరగాయలూ, నూనెగింజలూ- యీ మొదలైన సరుకుల ప్రాసెసింగు రంగంలో మాత్రం సహకారోద్యమం ఆశించినంత ప్రగతి సాధించలేకపోయింది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం, నూలు, తదితర వస్తువులకుకొరత ఏర్పడడంతో, చేనేత కార్మికుల సహకార సంఘాలు వెలిశాయి ఆ తరువాత యివి దినదినాభివృద్ధిచెందుతూ యిప్పుడు దేశంలో చేనేత పారిశ్రామికులతో దాదాపు 47 శాతం సహకార రంగంలో పనిచేస్తున్నారు,

సహకార కార్మిక సంఘాలూ, రవాణా సహకార సంఘాలూ, కార్మికుల సహకార ముద్రణాలయాలూ యింతకు పూర్వం ఊహించనవి. కాని తృతీయ ప్రణాళికాకాలంలో వీటి పట్ల హెచ్చుశ్రద్ధవహించబడింది. దేశములో పశ్చిమ, దక్షిణ ప్రాంతాలలో కొన్ని రాష్ట్రాలలో మాత్రమే యీ సహకార సంఘాలు హెచ్చుగా ఏర్పడ్డాయి కాని, తక్కిన ప్రాంతాలలో వీటిసంఖ్య బహుస్వల్పంగా వుంది. అందువల్ల యీరంగంలోకూడా ప్రగతిలో వ్యత్యాసాలు కానవస్తున్నాయి.

వివిధ రాష్ట్రాల్లో వ్యత్యాసాలు

ఇక, వివిధ రాష్ట్రాలలో సహకారోద్యమ ప్రగతిలో వ్యత్యాసాలను పరిశీలిద్దాం. సహకారోద్యమ రంగాలన్నిటిలోనూ కొన్ని రాష్ట్రాలు ప్రగతి సాధించడముగానీ లేదా అన్ని రంగాలలో ఏదో ఒక రాష్ట్రం వెనుకబడి వుండడముగాని జరగలేదు.ఉదాహరణకు, మహారాష్ట్రలో సహకారోద్యమము, ముఖ్యంగా, వ్యవసాయ పరపతి సౌకర్యాల కల్పనోద్యమం పటిష్ఠంగావున్నా, ప్రాథమిక స్థాయిలో సామ్ము డిపాజిట్లను రాబట్టడంలో తగినంత కృషి జరగలేదు.

కాని, పంజాబు యీ విషయంలో ముందడుగు వేసింది. అస్సాం, బీహారు, ఒరిస్సా, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలు వ్యవసాయ పరపతి సౌకర్యాల కల్పన విషయంలో కూడా ఎంతో వెనుకబడి వున్నాయి.

ప్రాథమిక వ్యవసాయపరపతి సౌకర్యాలవల్ల దేశం మొత్తంమీద ప్రయోజనం పొందుతున్న వారు నూటికి 27 వంతుల మంది పుండగా, మద్రాసు రాష్ట్రంలో అట్టి వారు 60 శాతము వున్నారు. దేశం తూర్పు ప్రాంతములోని నాల్గు రాష్ట్రాలలోనూ అట్టి వారు నూటికి 16 వంతులకు తక్కువగానే వున్నారు.

వాటా మూల ధనం

సభ్యుల తలసరి సగటు వాటా మూలధనం వివిధ రాష్ట్రాలలో వివిధ విధాలుగా వున్నది. ఇది గుజరాత్‌లో రూ. 100 లకు పైచిలుకుగానూ జమ్మూ-కాశ్మీరు రాష్ట్రంలో రు.15 లకు తక్కువగానూ వున్నది. గుజరాత్, మహారాష్ట్ర- ఈ రెండురాష్ట్రాలలో మాత్రమే ఈ తలసరి సగటు వాటా మూలధనం రూ.50లకు మించి వుండగా - అస్సాము, బీహారు, జమ్మూ-కాశ్మీరు. మద్రాసు, ఒరిస్సా ఈ ఐదు రాష్ట్రాలలో ఇది రు 20లకు తక్కువగా వున్నది.

దేశం మొత్తము మీద ఈ తలసరి సగటు వాటా మూలధనము విలువ రూ.85ల వరకు వున్నది. సభ్యులు డిపాజిట్ చేసిన మొత్తాల తలసరి సగటు విలువ ఒక్క గుజరాత్, కేరళ, పంజాబురాష్ట్రాలలో తప్ప మిగతా అన్ని రాష్ట్రాలలోనూ రు.10ల కంటే తక్కువగా ఉన్నది. పంజాబు రాష్ట్రములో ఈ తలసరి డిపాజిట్ సగటున రు.86ల వరకు వున్నది.

అప్పులు ఇవ్వడమే ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ప్రధాన కార్యక్రమం. అయినప్పటికీ-కనిసము ఈ కార్యక్రమం అయినా అన్ని రాష్ట్రాలలోనూ ఒకేవిధంగా ప్రారంభించడం జరగలేదు. నాల్గు రాష్ట్రాలలో-గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబు రాష్ట్రాలలో మాత్రమే నూరింటతొంభయి, పరపతి సంఘాలు అప్పులు యిచ్చాయి.

అస్సాములో నూరింట 15 పరపతి సంఘాలు మాత్రమే అప్పులు ఇవ్వటం జరిగింది. ఒరిస్సా, రాజస్థాన్, పశ్చిమ బెంగాలు, జమ్మూ-కాశ్మీరు రాష్ట్రాలలో నూరింట సుమారు 50 పరపతి సంఘాలు అప్పులు ఇచ్చాయి.

వీటినుంచి అప్పులు తీసుకొనే సభ్యుల సంఖ్య కూడా అన్ని రాష్ట్రాలలో ఒకేవిధంగాలేదు. వీటి సంఖ్య జమ్మూ-కాశ్మీరులో 89 శాతం వరకు ఉండగా అస్సాములో 13 శాతము మాత్రమే ఉన్నది. ఒక్క జమ్మూ-కాశ్మీరులోతప్ప మరే ఇతర రాష్ట్రంలోనూ వీరిసంఖ్య 70 శాతానికిమించి లేదు.

అప్పులు తీసుకోడంలో వ్యత్యాసాలు

ఈ సంఘాలు ఇచ్చిన అప్పు మొత్తాలను పరిశీలిస్తే ఈ విషయం ఈవ్యత్యాసం మరింత సుస్పష్టమవుతుంది. గుజరాత్‌లో సగటున ఒక్కొక్క సభ్యుడు అప్పు తీసుకొన్న మొత్తం రూ. 446ల వరకు ఉండగా అస్సాములో ఈసగటు మొత్తం రూ. 28లు మాత్రమే. గుజరాత్, మహారాష్ట్రలలో మాత్రమే సగటు మొత్తం రూ. 200ల పైచిలుకుగా ఉన్నది. అస్సాము, బీహారు జమ్మూ-కాశ్మీరులలో ఇది రు. 100లకుతక్కువ.

గడువు దాటిపోయిన బుణాలకు మంజూరుచేసిన బుణాలకు సంఖ్య వ్యత్యాసం వివిధ రాష్ట్రాలలో పలురకాలుగా వుంది. ఇది అస్సాములో 71శాతం కాగా మద్రాసులో 10 శాతం మాత్రమే. ఒక్క అస్సాములో మాత్రమే ఇది 50శాతానికిమించి వున్నది. అదేవిధంగా ఒక్కమద్రాసు, ఉత్తరప్రదేశ్‌లలో మాత్రమే ఇది 15శాతానికి తక్కువగా వున్నది.

నాయకత్వంలో అసమానత

భారతదేశంలో సహకార ఉద్యమములో లాగానే సహకార ఉద్యమ నాయకత్వములో కూడా అసమానత కన్పిస్తున్నది. మహారాష్ట్ర, గుజరాతీ వంటి రాష్ట్రాలలో అనధికార సభ్యుల నాయకత్వం పెంపొందడమే కాదు, ఆ రాష్ట్రాలలో సహకార సంఘాల అభివృద్ధికి వారినాయకత్వమే మూల కారణం.

ఈ రాష్ట్రాలలో గత అనేక సంవత్సరాలు అన్ని స్థాయిలలో, అన్ని రంగాలలోని సహకార సంఘాలన్నీ కూడా ఈఅనధికార సభ్యుల నాయకత్వము క్రింద పని చేస్తూ వచ్చాయి.

ఇక మరొకవంక ఇతరరాష్ట్రాలలో సహకారసంఘాలు-ఆఖరికి ప్రాథమిక స్థాయిలో కూడా ప్రభుత్వోద్యోగుల ప్రత్యక్షఅజమాన్యాలో వున్నాయి. సహకార ఉద్యమంలో ప్రభుత్వఅధికారుల ప్రమేయంలేకుండా చెయ్యాలనే విధానము సర్వేసర్వత్రా ఆమోదింపబడినప్పటికీ కూడా ఈపరిస్థితి కొనసాగుతూ ఉండడము విచారింపవలసిన విషయం.

అభివృద్ధి తక్కువే

సహకార రంగములో అభివృద్ధి సాధించిన ఇతర దేశాలతో పోల్చిచూస్తే భారతదేశము సహకార ఉద్యమములో సాధించిన అభివృద్ధి చాలా తక్కువే. అన్ని ప్రాంతాలలోనూ ముఖ్యముగా బలహీన వర్గాలవారు ఉన్న ప్రాంతాలలో వెనుకబడిన రాష్ట్రాలలో అభివృద్ధి సాధిస్తేనే కాని భారత దేశములో ఈఉద్యమ నిర్వహణను మెర

గృహనిర్మాణ పథకాలకు కేంద్రసహాయం

న్యూఢిల్లీ, సెప్టెం 8

మురికి పేటల నిర్మూలనపథకాలు మినహాగా గృహనిర్మాణ పథకాలకు గాను 1963-64లో రాష్ట్రప్రభుత్వాలకు కేంద్ర ధనసహాయం క్రింద మొత్తం రూ.18934 కేటాయించారనీ అందులో ఆంధ్రప్రదేశ్‌కు లభించిన మొత్తం రూ.100 20 లక్షలనీ కేంద్ర నిర్మాణాలు, గృహాలు, పునరావాసకల్పనశాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నాలోకసభలో శ్రీ యంతాంపూర్ ప్రశ్నకుయిచ్చినలిఖిత సమాధానంలో తెలియచేశారు.

మురికిపేటల నిర్మూలన పథకాలకు కేంద్రసహాయం విషయంలో యింతమొత్తమని యింకా ఖరారు చేయలేదనికూడాఆయనతెలియచేశారు

ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ల రిక్రూట్‌మెంట్

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ల రిక్రూట్‌మెంట్ 16-9-68 ఉదయం 8-0 గం॥ ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీసు నెం. 1. ట్రాన్స్‌పోర్టు ట్రయినింగ్ వింగ్, ఎయిర్‌ఫోర్స్ స్టేషన్. బేగంపేట, హైదరాబాద్-19 యందు నిర్వహించబడును.

విద్యాయోగ్యతలు:- గుర్తింపబడు విద్యాసంస్థలో 9 మాసముల బోధన కనీసానుభవంతో గ్రాడ్యుయేట్లు.

వయస్సు:- 21 నుండి 25 వరకు ఆనర్స్ బి. టి. లేక మాస్టర్స్ డిగ్రీలు పొందిన గ్రాడ్యుయేట్లకు 28 సం॥ వయస్సు సడలింపబడును. 1-11-1968 కు ఎక్కువ వయస్సు గల అభ్యర్థులు పరీక్షకు హాజరగుటకు అర్హులు కారు.

అభ్యర్థులు పైన పేర్కొనబడిన తేది ప్రవేశమునందు ఉ॥ 8-0 గం॥

జనరల్ నాలెడ్జి గణితములో వ్రాతపరీక్షకు కూర్చొనవలెను. విద్యాయోగ్యతలు, బోధనానుభవం, వయస్సు దూపీపరచు ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు వ్రాతపరికరములు, ఫౌన్‌టెన్ పెన్ మరియు గణితపరీక్షకు పరికరముల బాక్స్ కూడా తెచ్చుకోవలెను. తుదిగా ఎన్నుకోబడిన అభ్యర్థులు గ్రూప్ II లో 2 వ తరగతి ఎయిర్ క్రాఫ్ట్స్‌మన్‌గా చేర్చుకోబడును. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులను సార్జంట్‌గా ప్రొమోట్ చేయబడును.

ఉప్పుడుబియ్యం తయారీ

సహకార మిల్లులకు ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ, సెప్టెం 8

సహకార బియ్యపుమిల్లులలో ఉప్పుడుబియ్యం ఉత్పత్తిని ప్రోత్సహించవల్సిందిగా కేంద్ర సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలను కోరింది.

కేంద్ర ఆహార విజ్ఞాన పరిశోధనా సంస్థ రూపొందించిన మేలురకంపద్ధతిని రాష్ట్రాలన్నింటికీ తెలియచేశారు. రాష్ట్రప్రణాళికలోని సహాయక ఆహార వస్తువుల పథకంక్రింద ఉప్పుడుబియ్యం తయారీకిగాను బియ్యపుమరలకు 50 శాతం గ్రాంటు మంజూరు చేయవచ్చును.

ఉప్పుడుబియ్యం తయారీ కొత్త పద్ధతిని ప్రచారంలోకి తేవడానికి ప్రత్యేక యూనిట్లు నెలకొల్పుతారు. ఆ యూనిట్లు ప్రధానముగా సహకార బియ్యపు మిల్లులనే ఏర్పాటుచేసి పెట్టుబడి వ్యయం, పునరావృత్త మయ్యే వ్యయాలక్రింద 50 శాతము కేంద్రము గ్రాంటుగా యిస్తుంది.

పరిసండించే రాష్ట్రాలన్నీ దాదాపుగా ఉప్పుడుబియ్యాన్ని తయారుచేస్తున్నాయి. అయితే పద్ధతులలో తేడా వుంది. సంప్రదాయసిద్ధమైన పద్ధతి కంటే ఈ క్రొత్త పద్ధతికింద ఉప్పుడు బియ్యాన్ని త్వరగానూ చవుకగానూ ఉత్పత్తి చేయవచ్చు.

దక్షిణ బ్రాజిల్ అడవులలో కార్చిచ్చు

ఇప్పటివరకు 200మంది మృతి 400మందికి తీవ్రంగా గాయాలు

రియోడిజానెర్, సెప్టెం 8

దక్షిణ బ్రాజిల్‌లోని పరానా రాష్ట్రములో అడవులందు మంటలు రగుల్కొన్నందు వల్ల ఇప్పటివరకు 200 మంది చనిపోయారని 400మంది తీవ్రంగా గాయపడినారని తెలుస్తున్నది. ఈ మంటల వల్ల దాదాపు మూడు లక్షలమంది కార్మికులు నిరుద్యోగులయినారు.

ఈ ప్రాంతపు ప్రజలంతా రాష్ట్ర రాజధాని కాటుబాకు వలస వెళుతున్నారు. మంటలు ఇంకా విజృంభిస్తున్నాయని వేలరు మరియు సెల్యులోస్ తయారు చేసే సంస్థకు చెందిన 250 మిలియనుల పైన్ చెట్లు దగ్ధమవుతున్నాయని తెలుస్తున్నది.



ప్రముఖ భారత చెస్సిన్ క్రీడాకారుడు అయదీప్ ముఖర్జీ (కుడివైపు) బి. బి. సి. ఇంటర్వ్యూలో ముచ్చటిస్తున్నప్పటి దృశ్యము.

సైన్యంలో కొద్దికాలపు రెగ్యులర్ కమిషన్లు

న్యూఢిల్లీ, సెప్టెం 8

ఇంజనీరింగ్ పట్టభద్రులకు, ఆరంభములో ఐదుసంవత్సరాలపాటు భూసైన్యం శాఖకు ఇంజనీర్సు, సిగ్నల్సు, ఎలెక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్సు దళాలలో అత్యవసర కమిషనులు గాకుండా కొద్దికాలపు రిగ్యులర్ కమిషనులు మంజూరు చేయబడుతాయనీ, కేంద్ర ప్రభుత్వోద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పబ్లికు విభాగంలోని సంస్థలలో పనిచేస్తున్నవారు ఈ కమీషన్లకొరకు దరఖాస్తులు పెట్టుకోవచ్చనీ సేన ప్రధానకార్యాలయం నిన్న జారీచేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలుపబడింది.

ఆప్రత్రికా ప్రకటనలో యింకాఇలా వుంది.

ఎన్నిక చేయబడిన అభ్యర్థులు భారత సైనిక పరిషత్తులో ఆరునెలలు శిక్షణ పొందుతారు. శిక్షణకాలములో వారికి శాశ్వతిక కొద్దికాలపు రిగ్యులరు కమిషనులు, 2 వ లెఫ్టినెంట్ హోదాలో యివ్వబడుతాయి. ఆ శిక్షణను విజయవంతముగా పూర్తి చేసినమీదట వారికి కొద్దికాలపు రిగ్యులరు కమిషనులు యివ్వబడి, అవి అంతకుముందు 2 సంవత్సరాలు ముందునుంచి మంజూరు చేయబడినట్లు పరిగణించబడుతాయి.

కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఉద్యోగులు పబ్లికురంగం శాఖకు సంస్థలలో పనిచేస్తున్నవారు. ఈ కమిషనులు మరికొంతకాలం ముందునుంచి (రెండు సంవత్సరాలకు మించకుండా) మంజూరు చేయబడినట్లు పరిగణించబడుటకు అర్హులు. అయితే యిదివారి విద్యార్హతలు, సేవాకాలం, చేస్తున్న ఉద్యోగం మొదలగువాటిపై ఆధారపడుతుంది. ఈ కమిషన్ ఎంతకాలము ముందునుంచి ఇవ్వబడినట్లు పరిగణించబడుతుందో ఆ కాలం సీనియారిటీ, ప్రమోషన్, జీతంలో ఇంక్రిమెంట్లు మొదలగు వానివిషయంలో గణనకు తీసుకోబడుతుంది.

శాశ్వత రిగ్యులరు కమిషనులు మంజూరు చేయటానికీ, కొద్దికాలపు రిగ్యులరుకమిషన్ కాలాన్ని పొడిగించటానికీ, లేదా కేంద్రప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వాలక్రింద సివిల్ ఉద్యోగాలలో ప్రవేశపెట్టుటానికీ ఈ ఐదు సంవత్సరాల ఆఖరున ఈఆఫీసర్లనుగురించి విచారించటం జరుగుతుంది. భారత ప్రభుత్వపు ఇంజనీరింగ్ సర్వీస్‌లో క్లాస్ I, క్లాస్2 శాశ్వత ఉద్యోగాలలో నూటికి 50 ఈ ఆఫీసర్లకొరకు రిజర్వు చేయబడినాయి. కొద్దికాలపు రిగ్యులరు కమిషనులు మంజూరుచేయటానికి ఎన్నికచేయబడిన సివిల్ ప్రభుత్వ ఉద్యోగులు సివిల్ ఉద్యోగులపైన తీసు ఉంచుకోవచ్చును. సైనిక జీతం గానీ, లేదా సివిల్ జీతంగానీ ఏది లాభసాటిగావుంటేదాన్ని వారుతీసుకోవచ్చును.

అభ్యర్థులవయస్సు 19 నుంచి 30 సంవత్సరములలోపల వుండాలి. దరఖాస్తు ఫారాలు, యితర వివరాలను దగ్గరలోవున్న రిక్రూటింగ్ ఆఫీస్ ఏరియా హెడ్ క్వార్టర్సు, సబ్ ఏరియా హెడ్ క్వార్టరు ఎన్. సి. సి, డైరెక్టొరేటునుంచి ఉచితముగాపొందవచ్చును. సేన ప్రధాన కార్యాలయం ఏ, జి. బ్రాంచి, రిక్రూట్‌మెంట్ డైరెక్టరుఆర్. టి. టి.)డి.ఎస్.పి.హెచ్ క్యు. పోస్టాఫీసు, న్యూఢిల్లీ-11నుంచి గూడా దరఖాస్తులు పొందవచ్చును

కృపలానీ ఆరోగ్యం గూర్చి ప్రధాని పరామర్శ

న్యూఢిల్లీ, సెప్టెం 8

ఆచార్య కృపలానీ చికిత్సపొందుతున్న వెల్లింగ్‌టన్ నర్సింగ్ హోంకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కృపలానీ ఆరోగ్య పరిస్థితిని గూర్చి డాక్టర్లను విచారించి వచ్చారు.

కృపలానీని ఇతరులు కలవడము కూడదన్న డాక్టర్ల సలహాను పురస్కరించుకొని శ్రీ నెహ్రూ కృపలానీని చూడలేదు

లేఖావళి

బోయిగూడపట్ల మున్సిపాల్టీ శ్రద్ధ

ఆర్యా!

ఈ మధ్య సికింద్రాబాదు బోయిగూడ ప్రాంతము అనేక విధాల అభివృద్ధి చెందుతోంది. కాని ఆ ప్రాంతములో ప్రజలకు తగినన్ని సదుపాయాలు మున్సిపాలిటీవారు ఇవ్వటం లేదు, ఈ ప్రాంతములో అనేకమంది కార్మికులు, మధ్యతరగతి ప్రజలున్నారు. ఇటువంటి వారికి ముఖ్యావసరము విద్యావసతులు, మునిసిపాలిటీవారు ఈ విషయములో తగుశ్రద్ధ తీసుకొని ఈ ప్రాంతములోని ప్రజల ఉపయోగార్థము ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయటము అవసరము ఇదే కాకుండా ఈ ప్రాంతాలలో గృహనిర్మాణము ఎక్కువగా జరుగుటవలన మంచినీటి సదుపాయము కూడ తగ్గిపోయినది. మునిసిపాలిటీవారు ఈ ప్రాంతానికి సంబంధించిన మునిసిపల్ కౌన్సిలర్ తగుశ్రద్ధ తీసికొనినచో ప్రజలకుసరైన సేవచేసిన వారౌతారు.

ఇట్లు

పోతుకూచి సాంబశివరావు

సివిల్, మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో డిప్లొమాలు

న్యూఢిల్లీ, సెప్టెం 8

ఇంఫాల్‌లోని ఆదిమజాతి సాంకేతిక సంస్థలో శిక్షణ పొందిన విద్యార్థులకు అస్సాం రాష్ట్ర సాంకేతిక విద్యా సంఘం సివిల్, మెకానికల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు శాస్త్రాలలో నిర్వహించిన అంతిమ పరీక్షలో ఉత్తీర్ణులయిన వారికి అసంఘం ఇచ్చే డిప్లొమాలను కేంద్ర ప్రభుత్వం క్రిందగల సబార్డినేట్ ఉద్యోగాలలోనూ, శాఖలలోనూ అభ్యర్థులను చేర్చుకొనే నిమిత్తం శాశ్వతికంగా గుర్తించాలని నిర్ణయించబడింది.

సాంకేతిక, వృత్తివిద్యార్హతల సమీక్షా మండలి నిర్దేశించిన సాధారణ నిబంధనావళికి అనుగుణముగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

తపాలా చార్జీల సవరణ

అఫ్గానిస్తాన్‌కువిమానాలలో పంపే బంగీలకు

న్యూఢిల్లీ, సెప్టెం 8

అఫ్గనిస్తాన్‌కు విమానాలలో పంపే బంగీలకు తపాలా చార్జీలను సవరించడం జరిగిందని తంతి, తపాలాశాఖ డైరెక్టరు జనరల్ వెల్లడి చేశారు. సవరించిన క్రొత్త రేట్లు ప్రకారం మొదటి 250 గ్రాములకు రు. 5.05 న పైలు చార్జీ విధిస్తారు.

అంతకుమించి బరువున్న బంగీలకు ప్రతి 250 గ్రాములకు ఒక రూపాయి అయిదు నయాపైసలు చొప్పున అదనముగా చార్జీ విధింపబడుతుంది.

విశాలాంధ్ర ఎడిటర్ రష్యా పయనం

హైదరాబాద్, సెప్టెం 8

"విశాలాంధ్ర" ప్రతిక సంపాదకుడు శ్రీ కె. రాజగోపాలరావు సోవియట్ రష్యా, చెకోస్లోవేకియా, హంగేరి, తూర్పుజర్మనీ. పోలెండులలో ఆరువారాలపాటు పర్యటించడానికి గాను నిన్న సాయంత్రం ఇక్కడినుండి ఢిల్లీకి బయలు దేరివెళ్లారు.

నిన్నసాయంత్రం పర్కింగ్ జర్నలిస్టుల కార్యాలయంలో వారికి వీడ్కోలు ఉత్సవం ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ ఆ దేశాలలోని జర్నలిస్టుల స్థితిగతులను, వార్తాపత్రికలను, ప్రింటింగ్ ప్రెస్సులనీరును పరిశీలిస్తానని చెప్పారు.

రామప్ప సరస్సులో విహారం

మోటారుబోటు సౌకర్యాలు

హైదరాబాద్, సెప్టెం 8.

వరంగల్ జిల్లాలోని రామప్ప సరస్సును సందర్శించే యాత్రికుల సౌకర్యార్థం సరస్సులో మోటారుబోటు విహారానికి యిప్పుడు ఏర్పాట్లుచేశారు. ఆదివారాలు యితర సెలవు రోజులలో ఈ సౌకర్యం వుంటుంది.

మోటారుబోటు విహారం చేయదలచినవారు ములుగులోని మత్స్యశాఖ అసిస్టెంటు ఇన్‌స్పెక్టరుకు ప్రతిగంట విహారానికి రూ. 8ల చొప్పున కార్జీలను ముందుగాచెల్లించాల్సి వుంటుంది.

"వైల్డుకాక్" అనే ఈ మోటారుబోటులోని వ్యక్తిగతంగా అరుగురు ప్రయాణికులు కూర్చొవచ్చు ములుగులోని మత్స్యశాఖ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టరును ముందుగా సంప్రదించి ఇతర రోజులలోకూడా బోటు విహారానికి ఏర్పాట్లు చేసుకోవచ్చు.

ఇండియాలోని వ్యాపార సంస్థలకు కూలే రుణాలు

వాషింగ్టన్, సెప్టెం 8

ఇండియాలో వ్యాపార సంస్థలకు (ఈరక్షం అప్పులు పొందటానికి అర్హతగల వాటికి) 5,1ం,00,000 డాలర్లు (24 కోట్ల రూపాయలు) మేరకు అప్పులు ఇవగలనని అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సంస్థ (యు.ఎస్.ఎ.ఐ.డి.) తెలుపుతున్నది. ఈ అప్పులు రూపాయలలో ఇండియాలో వినియోగము నిమిత్తం ఇవ్వబడతవి.

కూలే నిధులనుంచి ఈఅప్పులిస్తారు. ఇండియా పి.యల్. 480కి దఅమెరికానుంచి కొన్న వ్యవసాయ దినుసుల క్రయధనంనుంచి కొంత కూలే నిధి క్రింద కేటాయిస్తారు.

అమెరికా ప్రతినిధుల సభశాఖాధికారుడు వ్యవసాయ విషయాల సంఘం అధ్యక్షుడు పౌరాల్డు డి. కూలే పబ్లిక్ లా 480 (480వ శాసనం)కి ప్రతిపాదించిన సవరణను కాంగ్రెసు ఆమోదించి ఈ నిధిని సృష్టించింది. అందువల్ల ఆయనసేరు మీదుగా దీనిని కూలే నిధి అంటున్నారు.

ఈ పి.ఎల్. నిధులు గల దేశంలో ఉన్న అమెరికన్ వ్యాపార సంస్థలకీ లేక ఏదైనా అమెరికన్ సంస్థతో ఉమ్మడిగా వ్యాపారం నిర్వహిస్తున్న భారతీయసంస్థలకి ఈ కూలే ఋణాలు ఇస్తారు.

అమెరికన్ సంస్థలతో భాగస్వామ్యం లేకపోయినప్పటికీ అమెరికన్ వ్యవసాయ దినుసుల ఎగుమతులకు తోడ్పడే వ్యాపారం నిర్వహిస్తున్న స్థానిక వ్యాపార సంస్థలకుకూడా ఈ అప్పులు ఇస్తారు. ఇంటే ధాన్యాలు నిల్వచేసే గిడ్డంగిసంస్థలకు, పిండిమిల్లులవంటి వాటికి ఈఅప్పులు లభిస్తవి.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్; సికింద్రాబాద్ డివిజన్ కార్యాలయం

నెం: 5080/ E A C తేది: 7-9-1968.

చిట్ టెండర్ నోటీసు

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్, జైరేనీజ డివిజన్, హైదరాబాద్ డివిజన్‌లో రిజిష్టరయిన కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వరుస సంఖ్య	పని పేరు	కంట్రాక్టు పేరు	కంట్రాక్టు పైకం	డిపాజిట్ పైకం	పూర్తిచేయవలసిన గడువు	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు	టెండర్ డాక్యుమెంట్ కొనే ఖరీదుతో దరఖాస్తు పంపవలసిన తేది	టెండర్ డాక్యుమెంట్లు యిచ్చే తేది.
1	2	3	4	5	6	7	8	9
			రు.	రు.		రు.		
1.	బన్సీలాల్‌పేటలో సర్వీస్ డ్రెయిన్ నిర్మాణపు ప్రతిపాదన.	K-2	26220/-	656/-	4 నెలలు	8/-	10-9-1968	14-9-1968
2.	సీతాఫల్‌మండిలో పైబస్తీలో 6"9"12" అండర్ గ్రౌండ్ సీవర్ వేయుట.	"	26690/-	668/-	"	8/-	"	"
3.	పద్మారావునగర్‌లో వెంకటాపురం కాలనీనుండి M. H. ఇ/28 మెయిన్ వరకు 9"+12" అండర్ గ్రౌండ్ సీవర్ ఏర్పాటు.	"	7820/-	196/-	2 నెలలు	5/-	"	"
4.	చిల్కలగూడలో లైమ్‌బజార్ నుండి ప్రస్తుతంగల మ్యాన్ హోల్ వరకు 6"9"+12" అండర్ గ్రౌండ్ సీవర్ వేయుట.	"	16090/-	402/-	3 నెలలు	5/-	"	"
5.	పద్మారావునగర్, వాకర్ టౌన్‌లో 6"+9" అండర్ గ్రౌండ్ సీవర్ వేయుట.	"	35203/-	880/-	4 నెలలు	7/-	"	"
6.	బోక్కల్‌గూడనుండి వెంకటాపురం కాలనీవరకు 6" అండర్ గ్రౌండ్ సీవర్ వేయుట.	"	10655/-	266/-	2 నెలలు	5/-	"	"
7.	లాలాగుడి వీధిలో ప్రస్తుతపు అస్ఫాల్టురోడ్‌కు తిరిగి కార్పెటింగ్.	"	3600/-	90/-	1 నెల	5/-	"	"
8.	టుబాకోబజార్ సందులో ప్రస్తుతపు అస్ఫాల్టురోడ్‌కు తిరిగి కార్పెటింగ్.	"	5115/-	123/-	"	5/-	"	"
9.	మచిలీబౌలిలోని సందులకు 1½" మందం అస్ఫాల్టు కార్పెటింగ్.	"	5444/-	137/-	"	5/-	"	"
10.	కలాసిగూడ సందులకు తిరిగి కార్పెటింగ్.	"	5020/-	126/-	"	5/-	"	"
11.	కలాసిగూడలో ప్రస్తుతపు మెటల్ రోడ్లకు 1½" మందం అస్ఫాల్టు కార్పెటింగ్.	"	4285/-	108/-	"	5/-	"	"
12.	ప్రకాశంనగర్‌లో ప్రస్తుతపు మెటల్ రోడ్లకు 1½" మందం అస్ఫాల్టు కార్పెటింగ్.	"	6845/-	172/-	1 1/2 నెల	5/-	"	"
13.	హైదర్ బస్తీలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వెనుక ప్రస్తుతపు అస్ఫాల్టు సర్ఫేస్‌కు తిరిగి కార్పెటింగ్.	"	5447/-	137/-	"	5/-	"	"
14.	పాత ఘాన్సీమండి సందులలో 2 1/2" మందం పాబాద్ రాయి పరచుట.	"	6579/-	164/-	"	5/-	"	"
15.	మినర్వాటాకీసు రెండు వైపుల కాలిబాటలపైన 2 1/2" మందం పాబాద్ రాయి పరచుట.	"	8645/-	72/-	1 నెల	5/-	"	"
16.	సీవేజ్ డిస్పోజల్ పనులవద్ద ప్రహరీగోడ నిర్మాణం.	"	5785/-	144/-	1 1/2 "	5/-	"	"
17.	అంబేద్కర్‌నగర్‌లో రేడియో క్యాబిన్‌కు ఆర్. సి. సి. రెయిలింగ్స్‌తో ప్రహరీగోడ ఏర్పాటు.	"	7600/-	190/-	"	5/-	"	"
18.	రాజేశ్వర్ టాకీసు వెనుక సిమెంట్ కాంక్రీట్ స్లాబ్ వేయుట.	"	8880/-	220/-	2 నెలలు	5/-	"	"

నోటు: (1) టెండర్లు అడిషనల్ కమిషనర్ తరఫున అడిషనల్ సిటీఇంజనీర్‌చే 17-9-68 సా॥ 1-0 గం॥ వరకు తీసుకోబడి అదేరోజు సా॥ 2-0 గం॥ వారిచే తెరువబడును.

(2) షెడ్యూలుతో టెండర్ డాక్యుమెంట్లు, యీ కార్యాలయం నుండి 14-9-68 సా॥ 3-0 నుండి 5-0 గం॥ మధ్యన పైజాబితాలోని 7 వ కాలంలో చూపబడిన పైకమును నగదులో హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజన్‌లో 10-9-68 న చెల్లించి పొందవచ్చును. ఏ పరిస్థితులలోను యీ పైకం పైకం వాపసు యివ్వబడదు.

(3) ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లు పంపిన కంట్రాక్టర్లు మాత్రమే టెండరు పంపుటకు అర్హులు.

(4) మద్రాసు డిటెయిల్డు స్టాండర్డు స్పెసిఫికేషన్ ప్రకారం పని నిర్వహించవలెను.

(5) హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజన్, అడిషనల్ కమిషనర్ లేక మంజూరయిన ఇతర అధికారికి ఏ కారణము చూపక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు, హక్కు గలదు.

(సం) ఎమ్. డాఫర్ మొహియుద్దీన్

అడిషనల్ సిటీ ఇంజనీర్,
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,
సికింద్రాబాద్ డివిజన్.

ప్రకటన

పశుసంవర్ధకశాఖలో 1963-64 లో వెటరినరీ కాంపౌండర్ల శిక్షణ

పశుసంవర్ధకశాఖచే కోరబడిన వెటరినరీ కాంపౌండర్ల శిక్షణకు వెటరినరీ కాంపౌండర్ శిక్షణకోర్సులో ఆంధ్రాప్రాంతంలో (4) కేంద్రములు తెలంగాణ ప్రాంతంలోని (2) కేంద్రములలో 1968 అక్టోబర్ 1 వ తేదీ నుండి ప్రారంభించబడుచున్నది. రిజర్వేషన్ పెట్టు ఉద్యమం నుండి తీసివేయబడిన వెక్సినేటర్లకంటికి ఈ కోర్సుకు ప్రవేశంలో ప్రాధాన్యంగలదు. ఖాళీస్థలు తీసివేయబడిన వేక్సినేటర్లు కోరబడిన వెనుకకు ఎవరయిన వుండేయెడల దిగువ నుదాహరించిన నిబంధనల పూర్తి చేయగలిగిన ప్రయివేట్ అభ్యర్థులనే భర్తీ చేయబడును.

(1) అభ్యర్థి ఎస్. ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి. లేక గుర్తింపబడిన స్కూలులో దీనికి సమానమైన కోర్సు ప్యాసయి వుండవలెను.

(2) కోర్సుకు ప్రవేశపు సమయమునకు అభ్యర్థి వయస్సు 16 ఏండ్లకు పైగాను (22 సం॥కు లోపు వయస్సు వుండవలెను. ఈ కోర్సు కాలం 6 మాసములు శిక్షణకాలంలో నెలకు రు. 15/- (పదిహేను రూపాయలు) స్టయిపెండ్ చెల్లించబడును.

(3) ఇంటర్‌వ్యూకు పిలువబడినప్పుడు అభ్యర్థులు తమ స్వంతఖర్చుపై హాజరు కావలెను మరియు ఇంటర్‌వ్యూకు పిలువబడుటను శిక్షణకొఱకు ఎన్నికకోసంగా భావించరాదు.

విజయంపొందే అభ్యర్థులు పశుసంవర్ధకశాఖలో రు. 70-2-90-3-120 మరియు మామూలు అలవెన్సుల స్కేలులో నియామకం జరుగును అయితే ఉద్యోగంఇచ్చే గ్యారంటీలేదు.

ఇష్టపడే అభ్యర్థులు "పశుసంవర్ధక శాఖాధికారి, ఆంధ్రప్రదేశ్ ఖైరతాబాద్, హైదరాబాద్" అడ్రసుకు 15-9-1968 లోపున తగిన నిర్ణీత ఫారంలోవుండి దరఖాస్తువెట నడవడి అడ్ శరీరదార్ఢ్యం సర్టిఫికెట్లు విడిగా బాధ్యతగల ప్రభుత్వోద్యోగులచేపొందినజతపరుచవలెను. 15వ తేదీ తరువాత వచ్చే దరఖాస్తులు పరిశీలించబడవు. తమ దరఖాస్తులపై అభ్యర్థులు విచారణ జరిపేయెడల అట్టివి కూడా పరిశీలించబడవు.

దరఖాస్తు ఫారం

(1 అభ్యర్థి పూర్తి పేరు (పెద్దఅక్షరములలో)

(2) తండ్రి పేరు.

(3) నివాసపు జిల్లా (నివాసపు సర్టిఫికెట్ జతపరుచవలెను.)

(4) పూర్తి అడ్రసు (సమీపపు పోస్టాఫీసుతో పెద్దఅక్షరములలో)

5 పుట్టిన తేది: 1-10-68 కు వయస్సు. (పుట్టిన తేది రూఢి పరచు సర్టిఫికెట్ కాపీ జతపరుచవలెను.)

(6) కులము: (నిమ్నజాతి, కొండతరగతి, వెనుకబడిన వర్గముల అభ్యర్థులయ్యేయెడల రూఢిపరచు సర్టిఫికెట్ కాపీ జతపరుచవలెను.)

(7, విద్యాయోగ్యతలు; (ఎస్. ఎస్. ఎల్. సి. లేక హెచ్. ఎస్. సి. లో పొందిన మార్కుల పత్రపు కాపీ జతపరుచవలెను.)

నోట్లు:- పైన పేర్కొనబడిన సర్టిఫికెట్లు గెజిటెడ్ ఆఫీసర్‌చే రూఢి పరచబడి వుండవలెను.

(సం) పి. ఎమ్. నాయుడు

పశుసంవర్ధక శాఖాధికారి.

నౌకలో చొరబడి రు. 15 వేలు లూటీ

సింగపూర్, సెప్టెం 8

ఇండోనీషియాకు చెందిన ఓడ దొంగలు జావాసముద్రంలో ఒక సింగపూర్ నౌకలో ప్రవేశించి నల్గురిని హతమార్చి 16 వేల రూపాయలు విలువచేసే కార్గోను లూటీ చేశారు. ఇండోనీషియా పోలీసులు కొంతమంది దొంగలను అరెస్టు చేశారు. ఇంకా దర్యాప్తు సాగుతున్నది.





9 వ సంయుక్త వారం

కౌసల్య ప్రొడక్షన్స్:

మంచిరోజులు వస్తాయి

సాగర్-హైదరాబాద్

ఆటలు : 2-45, 6-00, 9-30

మరియు భారత్ - మహబూబ్‌నగర్

18-9-1968

ప్రభాత్ - నిజామాబాద్

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటి నుండి 12 సెప్టెంబరు గురువారం వరకు

ప్రతిరోజు సా॥ 2.30 గం॥ మ్యాట్నీ

తెమిని ప్రొడక్షన్స్

బాలనాగమ్మ

తా: పుష్పవల్లి, కాంచనమాల, రేలంగి, కీ॥ శే॥ గోవిందరాజుల సుబ్బారావు.

కమల్

హైదరాబాద్

నేటి నుండి 12 సెప్టెంబర్ గురువారం వరకు

ఉదయం 11-30 గం॥ కు

ప్రత్యేక ఆటలు

జయవిజయ

తా: శాంతారావు, కృష్ణకుమారి, ముక్కామల, రాజనాల.

కమల్

(హైదరాబాద్)

సవరణ

నిన్న మా పత్రిక మొదటి పేజీ ప్యానల్ లో ప్రచురితమైన ఒక ప్రకటనలో లేకర్ ఇన్సెక్టిసైడ్ అను పేరు పడినది. అది పరిశీలకు. వేకర్ క్రిమిసాలేగంగా గమనించ ప్రార్థన.

గో. ప. మే.

అహింసాయుతంగా భారత-చైనా వివాదాన్ని పరిష్కరించుకోవచ్చు

సర్వోదయనాయకుడు శ్రీజయప్రకాశ్ నారాయణ పునరుద్ఘాటన

గౌహతి, సెప్టెంబరు 8

ఇండియా-చైనాల మధ్యగల వివాదాన్ని అహింసా విధానముద్వారా పరిష్కరించుకోవచ్చని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ పునరుద్ఘాటించారు.

కలకత్తాకు బయలుదేరివెళ్ళేముందు శ్రీనారాయణ్ విలేఖరులతో మాట్లాడుతూ పై విధముగా అన్నారు.

శ్రీ శంకర్ రావుదేవ్‌తో సంప్రదించి ఢిల్లీ-పెకింగ్ మైత్రీ యాత్ర రూట్ ను నిర్ణయించడానికి శ్రీ జయప్రకాశ్ ఇక్కడికి వచ్చారు.

అహింసా పద్ధతిద్వారావివాదాన్ని పరిష్కరించుకోవచ్చన్న విశ్వాసానికి గల మూలాధారాన్ని ఇలా పేర్కొన్నారు: "ఏ పరిస్థితులలోనైనా సరే, వివాదం ఒక యుద్ధం లేదా యుద్ధాల పరంపరవల్లగానీ పరిష్కరింపబడజాలదు. శాంతియుతముగా లేదా అహింసా యుతముగా తప్ప మరో మార్గములేదు" అన్నారు శ్రీ జయప్రకాశ్.

సైనిక పద్ధతులను అమలు పరచడమువల్ల ఏర్పడే ప్రమాదాలన్నీ వారికి అవగతము చేస్తేతప్ప ఏ దేశ ప్రజలైనా సరే అహింసా విధానాన్ని అవగతం చేసుకోలేరని ఆయన అన్నారు.

సంస్కృత విద్యాభివృద్ధికి దోహదం

ఈనెల 9, 10 తేదీలలో కేంద్ర సంస్కృత విద్యామండలి సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెం 8

సంస్కృత పోషకులైన ప్రతిపత్తిని పెంపొందించేందుకు తీసుకోదగు చర్యలు, శాలా స్కూళ్ళ హెచ్చింపు, పారిద్ర్యదశలోవున్న సంస్కృత పండితులకు ఆర్థికసహాయం మంజూరుచేయడం, సంస్కృత గ్రంథాల అనువాదం, ఆధునిక విషయాలపై సంస్కృత పుస్తకాల ప్రచురణ ఈ మొదలైన అంశాలను యీనెల 9,10 తేదీలలో న్యూఢిల్లీలో ఇరిగే కేంద్ర సంస్కృత విద్యామండలి సమావేశం చర్చిస్తుంది.

సంస్కృత విద్యా సంస్థల, గురుకులాల పరిగణనకు అనుసరించదగు సూత్రాలను ఈ మండలి పరిశీలిస్తుంది.

ఈ మండలి చర్చించే యితరఅంశాలివి: హయ్యర్ సెకండరీ విద్యాదశవరకూ సంస్కృతాన్ని నిర్బంధ పాఠ్యాంశం చేయడం, పోటీ పరీక్షల్లో సంస్కృతాన్ని కూడా చేర్చడం ప్రభుత్వ ఆధ్వర్యంకింద సంస్కృత దిన పత్రికను వెలువరించడం, ఆకాశవాణి ద్వారా సంస్కృతంలో కూడా వార్తా ప్రసారం.



హైదరాబాద్-ఎ

మంగళవారం సెప్టెంబరు 10

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని: (విజయవాడనుండి రిలే, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ఈ మాసపుపాట: పైడిపాటి సుబ్బరామశాస్త్రి గేయం సంగీతం: ఎమ్. కె. రావు రచన: వి. వసంత, 7-20 సంగీత శిక్షణ, 7-30 గీత్, భజన్: ఈశ్వరాగం, అనిశా తల్వార్ హరీష్ భరద్వాజ్, 7-45 రాగమంజరి మీరా బెనర్జీ, రయాలన్ బాయ్, నారాయణరావ్ వ్యాస్, హీరాబాయ్ బరోడేకర్, 8 00 అం-వా, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు కవులు, కావ్యాలు పోతన ఉదాహరణాత్మక ప్రసంగం ఉత్పల సత్యనారాయణాచార్య హిందీపాఠము, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము రైల్లో నాటిక రచన: కె. జి. శే. మూర్తి -00 వనితావాణి విజయవాడనుండి రిలే), 1-30 వాద్య గోష్ఠి: నిలయ విద్యాంసులు, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశం, 6-20 సుగం సంగీత: లక్ష్మీశంకరు, సుధా జయాల్ ఇరణే కాయ్ చౌధురి. 6-30 నగర వాణి: నగర శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-45 రేడియో వార్తా హిని, 8-00 శ్రోతలు కోరిన పాటలు, 8-30 సింగరాజు సూర్యనారాయణరాజు, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి జనగణమన.

కడప

252.1 మీ (1190 కిలోసై)

(42.02 మీ (7140 కిలో సై)

మ॥ 12 10 గాత కదంబం ఎ. శ. సి. నటరాజన్, లాల్ గుడిజయరామన్, లాల్ గుడి శ్రీమతి, 2-00 వాతావరణ సూచన, సింగరాజు సూర్యనారాయణరాజు, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య సదిని (విజయవాడనుండి రిలే), 9-15 భారత్ - చైనా భూతము, 9-25 విరామ సంగీతం, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

హైదరాబాద్‌లోహి దూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ

10కోట్లతో ఏర్పాటుకావడం ఖాయమనీ 700ఎకరాల స్థలంసమకూర్చబడిందనీ శ్రీఓట్స్

గుంటూరు, సెప్టెం 8

హైదరాబాదులో 10కోట్ల పెట్టుబడి వ్యయంతో హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ ఏర్పాటు కావడం తథ్యమనీ సింథటిక్ మందుల కర్మాగారం వెనుకనే ఇందుకై 700 ఎకరాలస్థలం సమకూర్చబడిందనీ రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ బి.ఎల్. ఓట్స్ ఇక్కడ చెప్పారు.

శ్రీ ఓట్స్ నిన్న ఏలూరు నుండి ఇక్కడికివచ్చి పారిశ్రామిక హేతుశాస్త్రి సందర్శించారు. పారిశ్రామిక హేతుశాస్త్రిలోని పరిశ్రమలకుసంబంధించిన సంఘం అధ్యక్షుడు శ్రీ పి.ఎస్. వెంకటేశ్వరరావు శ్రీఓట్స్‌కు అన్నిపరిశ్రమలనూ చూపించి ముడిపదార్థాలు, యంత్రాలు, విద్యుత్తుసప్లయి, నీరు రైల్రేనేటి సౌకర్యాల లోపాల్ని గురించి సవిస్తరంగా తెలియపరిచారు.

గుంటూరు పారిశ్రామిక హేతుశాస్త్రిలో 19మంది సభ్యులున్నారు, ఈయూనిట్లు పనిచేస్తున్నాయి. శ్రీ ఓట్స్ పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ వి.వి. కృష్ణారావుతో కూడా చర్చలు జరిపారు.

స్టెయిన్ లెస్ స్టీలు సామగ్రి ఉత్పత్తిదారు శ్రీ పి. శ్రీనివాసరావు తన పరిశ్రమలో 25 టన్నుల స్టెయిన్ లెస్ స్టీలు సామగ్రి ఉత్పత్తిశక్తి ఉన్నదనీ కాని ఒక్కటన్నమాత్రమే అనుమతించారనీ కాగా 25 టన్నులకు పర్మిట్ ఇవ్వవలసిందనీ అభ్యర్థించారు.

విజయవాడలో కాగితాలమిల్లు

తరువాత శ్రీ ఓట్స్ విలేఖరులతో ముచ్చటిస్తూ విజయవాడలో త్వరలోనే మిల్లాలనిర్వహణక్రింద కాగితాల మిల్లు ఏర్పాటు కాగలదనీ స్థలంకోసం ప్రయత్నిస్తున్నారనీ చిన్నతరహా పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి సప్లయినిమిత్తం ప్రభుత్వం సబ్సిడీలిచ్చే విధానాన్ని గురించి ఆలోచిస్తున్నదనీ తెలిపారు.

సింథటిక్ మందుల కర్మాగారానికి, భారీవిద్యుత్పరికరాల కర్మాగారానికి సంబంధించిన అనుబంధ యూనిట్లు కూడా పారంభించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ ఓట్స్ అన్నారు.

సమగ్ర పారిశ్రామిక హేతుశాస్త్రిలను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం నిర్ణయించిందనీ తదనుగుణంగా చర్యలు తీసుకోబడుతున్నాయనీ కూడా శ్రీ ఓట్స్ అన్నారు. అన్నిజిల్లాల్లోకూడా గ్రామీణ పారిశ్రామిక హేతుశాలు ప్రారంభించాలని ప్రభుత్వం తలపెట్టినా ధనాభావం ఎదురౌతున్నదనీ కనుకనే గుంటూరు, అనంతపూరు, నల్గొండ జిల్లాల్లో మాత్రమే ప్రస్తుతానికవి ఏర్పాట్లయ్యాయనీ ఓట్స్ పేర్కొన్నారు.

అకోలా సంతలో 35 దుకాణాలు దగ్ధం

దాదాపు 2 లక్షలదాకా నష్టం

అకోలా, సెప్టెం 8

ఇక్కడి ఆదివారపు సంతలో ఏర్పాటైవున్న బట్టల దుకాణాలు, కూరగాయల దుకాణాలు, పచారీ షాపులు దాదాపు 35 దుకాణాలు నేటి తెల్లవారుజామున అగ్నిప్రమాదంలో దగ్ధమైపోయాయి.

ఈ ప్రమాదంలో నష్టపోయినవారి పట్ల సానుభూతిగా నగరంలోని మార్కెట్లు నేడు సగందినం మూసి ఉంచబడ్డాయి.

ప్రాణనష్టం ఏమీలేదుగాని అగ్నిబాధితులయిన వస్తుసంభారాల విలువ 2 లక్షలవరకూ ఉండగలదని అంచనా వేశారు.

దారుసలాంలో అధ్యాపక దినోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెం 8

రాష్ట్రపతి రాధాకృష్ణన్ 75వజన్మదినోత్సవం యీనెల 5వ తేదీన దరెసలాంలో అధ్యాపక దినోత్సవంగా జరుపబడింది.

ఈసందర్భంగా ఏర్పాటు చేయబడిన ఉపాధ్యాయుల సమావేశంలో దరెసలాంలోని భారత హైకమిషనరు శ్రీ ఆర్.డి. సాథే ప్రసంగిస్తూ. రాష్ట్రపతి రాధాకృష్ణన్ భారతదేశంలో ఉద్భవించిన ప్రముఖఅధ్యాపకులలోఒకరని వర్ణించారు. ఏటేటా డాక్టరు రాధాకృష్ణన్ జన్మదినంనాడు ఉపాధ్యాయ దినోత్సవం జరపాలని భారతప్రభుత్వం నిర్ణయించడం డాక్టరు రాధాకృష్ణన్‌కే గాక ఉపాధ్యాయులందరికీ గౌరవదాయకమైన విషయమని ఆయన అన్నారు.

తాండూరు మున్సిపల్ వ్యవహారాలు

తాండూరు, సెప్టెం 8

శ్రీయుతులు కె. పర్వతప్ప, యం. నారాయణరావు మాజీ పురపాలక సంఘ అధ్యక్షులు సెప్టెంబరు 2న ఏర్పరిచిన పురపాలక సభయందు హైదరాబాదు మున్సిపల్ చట్టము నెం. 819 సెక్షన్ 1 ప్రకారము సభ్యులకు ఇవ్వబడిన అధికారములను క్రిందిసభ్యులకు యివ్వవలెననీ మరియు చూచుట మరియు మరమ్మతుజేయుట సబ్ కమిటీని చేయుట, హైదరాబాద్ మునిసిపల్ చట్టము నెం॥ 819ను బట్టి సబ్ కమిటీల సమావేశమునకు ఒకతీర్మానం జేసిరి. మరియు సబ్ కమిటీని జేయుటకు మరియు ప్రతిదినము చేయుపనులలో ప్రజల కష్టములవైపుచూపుతూ తెలిపిరిగదా పురపాలక సంఘ అధ్యక్షుడి అధికారములు తిరిగి తీసుకొనుట వల్లన మున్సిపల్ పనులు నిలబడిపోయినవి.

శ్రీ కెట్టి చంద్రశేఖర్‌గారు మున్సిపల్ అధ్యక్షుడు చట్టములు ఆచరణలో పెట్టిన తర్వాత మెంబర్లకు ఓటు నిమిత్తము ఇవ్వబడెను. ఇందులో 8 గురు సబ్ కమిటి చేయునట్టి వారి అభిప్రాయము (నిర్ణయములు) తెల్పిరి. అయిదుగురు వ్యతిరేకించిరి. ఒక మెంబరుమాత్రం ఎవరివైపు చెప్పలేదు.

ఓట్లతర్వాత శ్రీ మొహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్ మున్సిపల్ కౌన్సిల్ హైద్రాబాదు మున్సిపల్ చట్టము ప్రకారము చట్టము 68 దాని నిదర్శనమిస్తూ తెలిపింగదా 26 జులైనాడు యిక్కడ ఎప్పుడయితే కమిటి అధ్యక్షునిలో కమిటికి యివ్వబడిన అధికారములను తిరిగి తీసుకొనుటకు అనుమతి యివ్వబడెను.

దానినిబట్టి అధికారముల ఉపయోగమునకు అధికారము పూర్తిగా కమేటికి వచ్చినది. ఇట్టి స్థితిలో 2 నెలలలో రెండవసారి యిటువంటివి ఏదేని రెండవదానిపై ఆలోచించుటకు కమేటి మొత్తము సభ్యుల యొక్క సగముకంటె యెక్కువ కావలయును.

ఎప్పుడయితే తాండూర్ 17 మెంబర్లు యున్నారో ఇట్టి సమయములో 9 మెంబర్ల ఒప్పుదలయుండియుండుట ముఖ్యముగా యుండెను. దాని సబ్ కమిటీలు చేయుటలో 8 గురు ఓటు యిచ్చిరి. దానినిబట్టి సబ్ కమిటీ వారు చేసినదానిని ఈ చట్టమును బట్టి ఆచరణములో యుండగలదు.

శ్రీయుతులు కె. పర్వతప్ప, యం. నారాయణరావుగారు దీనిని విపులీకరించుచు తెలిపిరిగదా 25 జులై యొక్క చేసినదాన్ని మరియు దాని అనుమతిని బట్టి దీనికి ఏమి సంబంధం లేదు. కాని ఏర్పడినది మొట్టమొదట ప్రవేశము పెట్టబడినది. మరియు చట్టం 68 నిదర్శనముగా (అపని) యిక్కడ కాజాలదు. శ్రీ లతీఫ్ అలీ మున్సిపల్ కౌన్సిలరీ గారు దానిని జ్ఞాపకము చేయించుటవలన శ్రీ ఈశ్వరయ్య మోహమద్‌గారు ఈ చట్టముపై తన అభిప్రాయము చెప్పిరి. (ఎ.వి.)



ఐక్యరాజ్యసమితిలోని అమెరికా రాయబారి అడ్లాయి స్టీవెన్సన్ బెర్లిన్ గోడకు చెందిన ఒక విభాగాన్ని ఇటీవల తనిఖీ చేస్తున్న దృశ్యము: తన జీవితములో చూచిన అత్యంత హృదయ విదారకమైన దృశ్యాలలో ఇదొకటని ఆయన అన్నారు.

నాటక వైజ్ఞానిక సప్తాహం సమాప్తం

ఏకపాత్రాభినయ పోటీలలో బహుమతి ప్రదానం

హైద్రాబాద్, సెప్టెం 8

వై.ఎం.సి.ఏలో గతరాత్రి నాటకకళను గురించి జరిగిన గోష్ఠి, ఏకపాత్రాభినయ పోటీ బహుమతి ప్రదానోత్సవాలతో నాటక వైజ్ఞానిక సప్తాహం ముగిసింది. నిన్నటి సమావేశానికి నాట్య విద్యాలయం డైరెక్టరు శ్రీ ఎ ఆర్. కృష్ణ అధ్యక్షత వహించారు. ప్రతిఏటా జాతీయ నాటక సప్తాహం నిర్వహించాలని ఆయన సూచన చేశారు. నాటక గోష్ఠిలో శ్రీయుతులుపాతూరి శ్రీరామశాస్త్రి, గోపాల మూర్తి, పాచ.వి. శర్మ, మంత్రి శ్రీనివాసరావు మున్నగువారు పాల్గొన్నారు.

ఏకపాత్రాభినయపోటీల్లో ఉదిగువవారు బహుమతులు పొందారు:

జె. భాస్కరరావు (న్యూసైన్సు కాలేజ్), కుమారి సావిత్రి (కేశవ స్మారక బాలికా పాఠశాల), టి.వి. గోపాల్ [నల్లగుట్ట ప్రభుత్వ పాఠశాల] వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు గెల్చుకున్నారు. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య బహుమతులు పంచారు.

నిన్నటి సమావేశానికి సమాచార మంత్రి శ్రీ పి.వి. నరసింహారావు అధ్యక్షత వహించాల్సిఉండగాని ఆయన మద్రాసులో ఉండిపోయినందున శుభసందేశాన్ని పంపారు.

ఈ సప్తాహ సందర్భంగా నాటక వైజ్ఞానిక సమితి, బిటిష్ కౌన్సిల్, అమెరికా సాంస్కృతిక కేంద్రాల వారు కలిసి నాటక కళను గురించిన పుస్తక ప్రదర్శనం, సినిమా ప్రదర్శనాలు నిర్వహించారు.

శ్రీ నారాయణదాస్ మైలాకు వేషాన్ని ధరించారు. శ్రీ రామకృష్ణ హాస్య ఘట్టాలు ప్రదర్శించారు. శ్రీ భాస్కరరావు రకరకాల సంగీతం వినిపించారు. శ్రీ డి. కావేశ్వరరావు వినోదానుకరణలు కావించారు. ఫన్ భాస్కరు చంద్రశేఖరం కూడా ఏకపాత్రాభినయం కావించారు

బల్గేరియా ప్రథమ డిప్యూటీప్రధాని రాక

న్యూఢిల్లీ, సెప్టెం 8

బల్గేరియా ప్రథమడిప్యూటీ ప్రధాని ఝివకోఝివకో ఐదు దినాల పర్యటనపై నేటి సాయంత్రం ఢిల్లీ వచ్చారు. కేంద్రార్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి. ఛీఫ్ ఆఫ్ ప్రొటొకోల్ శ్రీ ఎస్. కె. బెనర్జీ విమానాశ్రయంలో స్వాగతమిచ్చారు. రేపు ఉదయం ఝివకో కేంద్రార్థిక మంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారిని కలిసి ఉభయ దేశాలమధ్య సన్నిహితార్థిక సంబంధాలను గురించి చర్చిస్తాడు.

జపాన్ పెన్ పరిశ్రమ నిపుణులు

రాజమండ్రికి రాక

రాజమండ్రి, సెప్టెం 8

జపాన్ ఫౌంటెన్ పెన్ పరిశ్రమనిపుణులు టి. టోగావా, కె. కట్సుయామాలు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యాన ఏర్పాటైన పరిశీలన పర్యటనపైనిన్న యిక్కడికి వచ్చి స్థానిక పెన్ పరిశ్రమలను తిలకించారు. వారివెంట పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ ఎం. ప్రభాకరరావు, చిన్నతరహా పరిశ్రమల సూపర్వయిజర్ శ్రీ టి. సత్యనారాయణమూర్తి కూడా ఉన్నారు.

ఈనిపుణులు విజయవాడ, హైదరాబాద్ నగరాలకు కూడా వెళ్తారు.

పార్టీలను, గ్రూపులను ప్రజలు వ్యతిరేకించాలని హిందూమహాసభ విజ్ఞప్తి

పూనా, సెప్టెం 8

భారత కమ్యూనిస్టుపార్టీ వలెనే దేశానికి ప్రమాదకరమయిన పార్టీలకు గ్రూపులకు వ్యతిరేకంగా అఖిలభారత హిందూమహాసభ కమిటీ భారత ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ఈ కమిటీ రెండు రోజుల పాటు సమావేశమవుతున్నది. జమ్మూ, కాశ్మీరు రాష్ట్రాన్ని ఐక్యరాజ్యసమితి ఆధీనంలో ఉంచాలనీ, దేశంలోని కొన్నిశక్తులు సి.రాజగోపాలాచారిలో సహా ప్రబోధించడంపట్ల ఈ సమావేశం విచారాన్ని వ్యక్తపరిచింది.

బెంగాల్, అస్సాంలోని ముస్లిములను తూర్పు పాకిస్తానుకు తూర్పు పాకిస్తాన్‌లోని హిందువులను యిక్కడికి మార్చివేసుకోవాలని కూడా ఈ కమిటీ మరో తీర్మానంలో పేర్కొన్నది.

ఈ సభ అధ్యక్షుడు శ్రీ వి. జి. దేశపాండే అధ్యక్షోపన్యాసంలో భారతప్రభుత్వం తన సైనిక శక్తిని పటిష్ఠం చేసుకోవడం పట్ల యెక్కువ శ్రద్ధవహించాలనీ కోరుతూ, ప్రతికుటుంబం నుండి కనీసం ఒక్కొక్క వ్యక్తినయినా దేశ సాయుధదళాలకు పంపించాలని ఈసభ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

"కామరాజ్ పథకం" విషయం ప్రస్తావిస్తూ కేవలం మంత్రుల రాజీనామాలవల్లనే దేశం పరిరక్షింపబడదనీ, పరిపాలనలో అవినీతిని, ప్రజల ఆర్థిక ఇబ్బందులను తొలగించడము "వాస్తవికమైన, సమర్థవంతమైన" విదేశీ, రక్షణవిధానాన్ని అమలు పరచాలని కోరబడింది.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: ఆదిభట్ల నారాయణదాస్ కృతులు వి. వి. రమణయ్య భాగవతర్ చల్లా కృష్ణమూర్తి శాస్త్రి మంచిలాజు సత్యనారాయణమూర్తి, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 చతురంగము కదంబకార్యక్రమము, 7-30 విస్వాస్ హుసేన్ ఖాన్, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 కవిరాయని జోగారావు: వీణ, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 శాస్త్రిగానము, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాదు నుండి రిలే), 12-10 భారత దేశం - చైనా భూతము, 12-20 గానసుధ, 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాదునుండి రిలే), 1-00 జనిశావాణి స్త్రీల కార్యక్రమము, 1-30 లలిత సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటి విశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య సదిని సాహిత్య కార్యక్రమము "నేను" ప్రసంగం బృందావనం రంగాచార్యులు, 7-45 రేడియో వార్తా హిని హైద్రాబాదునుండి రిలే), 8 00 పాంచజన్యం రూపకము, 8-30 కల్పిత-శ్రోతలు కోరిన పాటలు, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 భారత్-చైనా భూతం, 9-25 లలిత సంగీతం, 9-30 ఘన్నారుదాస విలాసము తంజావూరు యక్షగానం రచన: పసుపులేటి రంగాబమ్మ సమర్పణ: వోలేటి వెంకటేశ్వర్లు, 10-30 అం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

నెల్లూరు 24 నాడు మద్రాసు ముఖ్యమంత్రి ఎన్నిక

మద్రాసు, సెప్టెం 8

క్రొత్తనాయకుడిని ఎన్నుకోడానికిగాను మద్రాసు లెజిస్లేచరు కాంగ్రెసుపార్టీ సెప్టెంబరు 24నాడు సమావేశం కానున్నదని ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నేడిక్కడ విలేఖరులకు చెప్పారు.

అక్టోబరు 2 వ తేదీ గాంధీజయంతి నాడు మద్రాసు కొత్త మంత్రివర్గము ప్రమాణస్వీకారము చేయనున్నప్పటికీ, ప్రధానమంత్రి ముఖ్యమంత్రులు రాజీనామాలను ఆమోదించినటువంటి ఆరు రాష్ట్రాలన్నింటా క్రొత్త మంత్రివర్గాలు ఆరోజు (అక్టోబరు 2 నాడు ప్రమాణస్వీకారంచేయాలని కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు తనఆదేశాన్ని జారీ చేయలేదని శ్రీ కామరాజ్ తెలిపారు.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు తరపున పరిశీలకురాలుగా రాష్ట్ర లెజిస్లేచరు పార్టీ సమావేశానికి శ్రీమతి ఇందిరాగాంధీ హాజరుకానున్నారు. సెప్టెంబరు 28 నాటి సాయంకాలం గానీ, లేదా మరుసటిరోజు మధ్యాహ్నముగానీ మద్రాసుకు రావచ్చని భావిస్తున్నారు.

కాశ్మీర్ పర్యటన ముగిసి నేపాల్ రాజు దంపతులు ఢిల్లీరాక

న్యూఢిల్లీ, సెప్టెం 8

నేపాల్ రాజు మహేంద్ర, రాణి రత్న శ్రీనగర్‌లో 7 దినాలపర్యటన అనంతరం ఈవేళ రాజధాని నగరం ఢిల్లీకివచ్చారు. వారితోపాటు జమ్ము కాశ్మీర్ సదరెరియాపతి కరిసేనింగ్ కూడా వచ్చారు.

కాశ్మీర్ మహారాణి, ప్రధాని బక్షి గులామ్ మహ్మద్, తదితరమంత్రులు, జనరల్ కోర్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ విక్రంసింగ్‌లు శ్రీనగర్‌లో నేపాల్ రాజదంపతులకు వీడ్కోలిచ్చారు.

ప్రతిపక్ష పార్టీలపై ప్రతాప్‌సింగ్ కైరాన్ తీవ్ర విమర్శ

అమృతసర్, సెప్టెం 8

సుప్రీంకోర్టులో డాక్టర్ ఎస్. ప్రతాప్‌సింగ్ దాఖలుచేసినఅప్పీలులో తాకోక వర్గంగా లేనని, తన వైఖరిని వివరించడానికి అవకాశం ఇవ్వబడలేదని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ అన్నారు. (పంజాబ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దాఖలు చేయబడిన అప్పీలుకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు ముఖ్యమంత్రి కైరాన్‌కు వ్యతిరేకంగా తీవ్రవ్యాఖ్యలు చేసింది.)

గతరాత్రి ఇక్కడికి 22 మైళ్ళ దూరంలోగల ఒకప్రాంతంలో కైరాన్ మాట్లాడుతూ, ప్రతిపక్ష పార్టీలుసమైక్యంకావడం "అపవిత్రమైన ఒడంబడిక" అని వర్ణించారు.

ప్రతిపక్షాలకు ఒక కార్యక్రమం అంటూలేదనీ, దేశస్వాతంత్ర్యపరిరక్షణ పట్లశ్రద్ధలేదనీ కైరాన్ విమర్శించారు.

"అవకాశం చిక్కినప్పుడల్లా తనను దుయ్యబట్టడమే ప్రతిపక్ష పార్టీలకు అలవాటై పోయిందని కూడా ఆయన అన్నారు.



ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి

బి. ఎ. ఎస్.

ప్రొడక్షన్స్ వారి: భీష్మ [తెలుగు]

నిర్మాత, దర్శకుడు: బి. ఎ. సుబ్బారావు

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

తా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి, రేలంగి, గుమ్మడి, సూర్యకాంతం, హరనాథ్, జి. వరలక్ష్మి, శాంతారావు.

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు : 6-00, 9-30 గం॥

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

Edited Printed published by N. Narotham Reddy M A, for the Golkonda publications Ltd at golkonda printing press Hyderabad A. p